
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 124 | ది.20-7-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## అమెరికా పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 19 (వార్తాప్రభ) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా టూర్ డేట్ ఫిక్స్ అయింది. ఆగస్టు 3న రాత్రికి హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి బృందం అమెరికా బయలుదేరి వెళ్లనుంది. తెలంగాణలో పెట్టుబడుల ఆకర్షణ కోసం అమెరికాకు ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. అమెరికాలోని డల్లాస్ తదితర రాష్ట్రాలలో సీఎం పర్యటించనున్నారు. వారం రోజుల పాటు సీఎం అమెరికాలో పర్యటించనున్నారు. పలు కంపెనీల సీఈఓలు, పారిశ్రామికవేత్తలను సీఎం కలవనున్నారు. తిరిగి ఆగస్టు 11న హైదరాబాద్‌కు సీఎం తిరిగి రాష్ట్రానికి రానున్నారు.

## పూర్తి అప్రమత్తతో ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడండి

- భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష
- అవసరమైన ప్రాంతాల్లో పునరావసర కార్యక్రమాలు ఏర్పాటు చేయండి.
- అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు



**అమరావతి,జూలై 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులతో సీఎం రివ్యూ చేశారు. వర్షాలు అధికంగా ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్షించారు. భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో ఉన్న తాజా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ శాఖ ద్వారా వర్షాలు, వరదలను అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం అన్నారు. ముందస్తు ప్రణాళికతో పనిచేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. ఈ ఏడాది లో ఇప్పటి వరకు సాదారణ వర్షపాతం 185 మి.మి గాను 244 మి.మి నమోదైందని, రాష్ట్ర వ్యాప్తంగా 31 శాతం అదనంగా వర్షపాతం నమోదైందని అన్నారు. 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిన ప్రాంతాలు కూడా ఉన్నాయన్నాన్న సీఎం...చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల గోదావరి కట్టలు బలహీన పడ్డాయని, వీటిపై దృష్టిపెట్టాలని అన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫ్లడ్ మాన్యువల్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు వచ్చినప్పుడే పనితీరు, సమర్థత బయటపడుతుందని...వర్షాల నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్ గా పనిచేయాలన్నారు. వర్షాలు, వరదలు వచ్చిన తరువాత కాకుండా వాతావరణ శాఖ హెచ్చరికలు, పరిస్థితులను అంచనా వేసి అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను నివారించగలుగుతామని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ విషయంలో గతంలో ఉన్న వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని...మళ్లీ వాటిని యాక్టివేట్ చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్ లో అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలి

- 15 శాతం గ్రోత్ రేట్ సాధించడం ద్వారా తలసరి ఆదాయం రెట్టింపు అవుతుంది - సీఎం నారా చంద్రబాబు నాయుడు
- వికసిత్ ఆంధ్రప్రదేశ్ - 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చర్చించిన ముఖ్యమంత్రి

**అమరావతి,జూలై 19 (వార్తాప్రభ) :** అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలని ఏపీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ - 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చంద్రబాబు చర్చించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు శుక్రవారం సమావేశమయ్యారు. వికసిత్ భారత్ -2047 కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047కు విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంపై నీతి ఆయోగ్ తో చర్చించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 కోసం విజన్ ప్రణాళికపై నీతి ఆయోగ్ సీఈవో, ప్రతినిధులు, నిపుణులతో సీఎం సమావేశం అయ్యారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి తన గత అనుభవాలు, నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను నీతి ఆయోగ్ తో పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ప్రభుత్వాలు విజన్ తో పనిచేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో సంస్కరణలు, విజన్ తో వచ్చిన ఫలితాలు మనం చూశాం. నేడు వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2047 సిద్ధం చేసుకుని ప్రయాణం సాగించాలి. వినూత్న ఆలోచనతో, టెక్నాలజీని ఉపయోగించుకుని పేదరికం లేని సమాజం సాధించాలి. అందుకు అనుగుణంగా వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ విజన్ 2047 సిద్ధం చేయాలి.

## విద్యా వ్యవస్థలో సరికొత్త విధానం

- 3వ తరగతి వరకు అంగన్ వాడీల్లోనే ప్లేస్కూల్ తరహా బోధన
- 4 నుంచి సెమీ రెసిడెన్షియల్స్.. విద్యార్థులకు రవాణా సదుపాయం
- విద్యావేత్తలతో చర్చించి ప్రణాళికలు రూపొందించాలని విద్యాశాఖకు ముఖ్యమంత్రి ఆదేశాలు



**హైదరాబాద్,జూలై 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను పటిష్ఠం చేసే దిశగా సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇతర అధికారులకు సీఎం సూచించారు. ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కు సమాంతరంగా అన్ని చోట్ల సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ పై విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎం ఈ మేరకు సూచనలు చేశారు. అంగన్ వాడీలకు సింగిల్ టీచర్ చిన్న పిల్లలకు సొంత గ్రామాల్లోనే సౌకర్యవంతంగా ఉండేలా ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంగన్ వాడీలలో ఇప్పుడున్న సిబ్బందికి అదనంగా విద్యా బోధన కోసం ప్రత్యేకంగా ఒక టీచర్ నియమించేలా ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.

**రెసిడెన్షియల్స్ కు రవాణా సదుపాయం..** 3వ తరగతి వరకు అంగన్ వాడీ ప్లే స్కూల్ లో బోధన తర్వాత విద్యార్థులు 4వతరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కు వెళ్లివచ్చేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని సీఎం సూచించారు.

**విద్యావేత్తలతో చర్చించాక పైలెట్ ప్రాజెక్టు..** రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ప్లే స్కూల్, సెమీ రెసిడెన్షియల్ విధానాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడానికంటే ముందే విద్యా వేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని విద్యా శాఖను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యావేత్తల సూచనలను బట్టి ముందుగా ఒకట్రెండు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు ఉండాలని సీఎం చెప్పారు.

**సీఎస్ఆర్ ఫండ్స్ తోనూ.. పాఠశాలల్లో వసతులు..** సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వ నిధులతోపాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ( సీఎస్ఆర్) ఫండ్స్ పైనా దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. వీటితోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఈ నెల 22 నుండి అసెంబ్లీ సమావేశాలు

- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయండి




**అమరావతి,జూలై 19 (వార్తాప్రభ) :** ఈ నెల 22 నుండి జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ సమావేశాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు, శాసన సభాపతి సిహెచ్ అయ్యన్నపాత్రుడు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. రానున్న అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా చేపట్టాల్సిన బందోబస్థు ఏర్పాట్లపై వారు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో పోలీస్ శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషన్ రాజు మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు మరియు కొంతమంది శాసన మండలి సభ్యులు హాజరు కానున్ననేపథ్యంలో ఆయా సభ్యులను సక్రమంగా గుర్తించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం అత్యంత ముఖ్యమైన సెక్యూరిటీ జోన్ అని కావున ఎవరు బడితే వారు లోనికి ప్రవేశించకుండా, ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగని రీతిలో కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సిసి కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సెక్యూరిటీ, ఇతర బందోబస్తు నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పోలీసు అధికారులు,సిబ్బందిని నియమించడం జరుగుతుందని, వారికి సకాలంలో తాగునీరు,ఆహారం వంటి కనీస సౌకర్యాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయాలని శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఈనెల 22నుండి అసెంబ్లీ సమావేశాలు సుమారు 5రోజుల పాటు జరిగే అవకాశం ఉందని కావున సమావేశాలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. గతంలో అసెంబ్లీ సమావేశాల సమయంలో గ్యాలరీల్లో ప్లేకార్డులతో కొంతమంది ప్రవేశించిన సంఘటనలు చూశామని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ గ్యాలరీల్లోకి ప్రవేశించే వారిని పూర్తిగా తనిఖీ చేశాకే అనుమతించాలని స్పష్టం చేశారు. అంతేకాక గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోనికి అనుమతించాలన్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు, 9మంది శాసన మండలి సభ్యులు రానున్నారని కావున వారిని గుర్తించేందుకు అసెంబ్లీ సిబ్బందని ప్రవేశ ద్వారాల వద్ద ప్రత్యేకంగా నియమించాలని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సిసి కెమెరాలు సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని చెప్పారు. బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి,మీడియాకు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.భద్రత విషయంలో ఎంతమాత్రం రాజీ పడవద్దని పోలీస్ శాఖ అధికారులను శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర,శాంతి భద్రతల ఐజి శ్రీకాంత్,గుంటూర్ రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, గుంటూర్ ఎస్పి సతీష్ కుమార్,ఎస్పిఎఫ్ ఎస్పి యం.శంకర్ రావు,గుంటూరు అదనపు ఎస్పి శ్రీనివాసరావు, విజయవాడ డిసిపి చక్రవర్తి, సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి కె.కృష్ణమూర్తి, భద్రయ్య తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి రాజమౌళి నియామకం



**విజయవాడ, జూలై 19 (వార్తాప్రభ) :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి అడుసుమిల్లి రాజమౌళి నియమితులయ్యారు. రాజమౌళి కొన్నిరోజుల కిందటే కేంద్రం నుంచి డిప్యుటేషన్ పై ఏపీకి వచ్చారు. రాజమౌళి ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయిన ఆయన నేడు ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. ఏపీకి చెందిన రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తరప్రదేశ్ క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి. రాజమౌళి... సీఎం కార్యదర్శిగా పనిచేయడం ఇదే ప్రథమం కాదు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకు కార్యదర్శిగా వ్యవహరించారు. 2015 నుంచి 2019 వరకు ఆయన సీఎంవోలో పనిచేశారు.

## జగన్ రెడ్డి మరోసారి శవ రాజకీయాలకు తెరలేపాడు

- వ్యక్తిగత హత్యలను టీడీపీకి రుద్దుతున్నాడు
- పరామర్శకు వెళ్లి రాష్ట్రపతి పాలన కోరడం, గవర్నర్ ప్రసంగం అడ్డుకుంటామనడం సిగ్గుచేటు
- గిరిజన మహిళతో విజయసారెడ్డి విషయాన్ని డైవర్ట్ చేయడానికే ఈ శవరాజకీయం
- జగన్ రెడ్డి రాజకీయ రాక్షసత్వానికి ఒక కేరాఫ్ అడ్రస్
- రసీద్ హత్యకు జిలాని కారణం... వారి మధ్య సంవత్సరం నుండే గొడవలు ఉన్నాయి
- సంవత్సర క్రితం ఆరోజు ఉన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వద్ద వాళ్ల పంచాయతీ జరిగింది
- ఆ పంచాయతీ తెగకపోవడంతోనే ఈ హత్య జరింది
- టీడీపీ ఎప్పుడూ ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉంది
- జగన్ రెడ్డి ఆయన ఉనికిని కాపాడుకోవడానికే శవరాజకీయాలు చేస్తున్నాడు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు



**గుంటూరు,జూలై 19 (వార్తాప్రభ) :** జగన్ రెడ్డి తన ఉనికిని కాపాడుకోవడానికే శవ రాజకీయాలకు తెరలేపాడు.. బాధితుల పరామర్శకు వెళ్లి రాబంధుల్లా ప్రవర్తిస్తున్నారు. వ్యక్తుల మధ్య జరిగిన హ్యతను టీడీపీకి రుద్దుతున్నారు. జగన్ రెడ్డి హత్యారాజకీయాలకు ఒక కేరాఫ్ అడ్రస్. వైసీపీ పాలనలోనే ముస్లింలపై హత్యలు ఎక్కువగా జరిగాయి. మోకాలికి బోడిగుండుకు ముడిపెట్టినట్లుగా జగన్ రెడ్డి మాటలు ఉన్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్ రెడ్డి మరోసారి శవ రాజకీయాలు అంటే ఏంటో చూపించారు. గత 40 ఏళ్లలో ఏ రోజు కూడా టీడీపీ హత్యారాజకీయాలు చేయలేదు. జగన్ రెడ్డి బాధిత కుటుంబం వద్దకు వెళ్లింది పరామర్శకు కాదు రాజకీయం చేయడానికి. గవర్నర్ ప్రసంగం ఆపుతామని, ఢిల్లీలో ధర్నాలు చేస్తామనడం దేనికి సంకేతం? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి వైసీపీ నేతలు అబద్దాలు, అసత్యాలతో విషం చిమ్ముతున్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తెలుగుదేశానికి ముడిపెట్టడం దారుణం. వ్యక్తిగత కక్షలతో హత్య జరిగితే రాష్ట్రపతి పాలన కోరడం సిగ్గుచేటు. గిరిజన మహిళతో విజయసాయిరెడ్డి విషయాన్ని డైవర్ట్ చేయడానికే జగన్ రెడ్డి ఈ హత్యారాజకీయాలకు తెరతీశారు. టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక టీటీడీలో సగం వాటాను తెలంగాణకు ఇచ్చారని, సుమారు 15 మంది కమ్మవారికి మంత్రి పదువులు ఇచ్చారని చెప్పడం, ఇంగ్లీసు మీడియం తీసి తెలుగు మీడియం పెట్టారని చెప్పడం ఏదోక రకంగా టీడీపీ పై అసత్యాలు అబద్దాలతో ఫేక్ ప్రచారమే లక్ష్యంగా పెట్టుకున్నారు వైసీపీ నేతలు. జగన్ రెడ్డి ఒక ఫేక్ పర్సన్ ... జగన్ రెడ్డి రాజకీయ రాక్షసత్వానికి ఒక కేరాఫ్ అడ్రస్. రసీద్ హత్యకు జిలాని కారణం... వారి మధ్య సంవత్సరం నుండే గొడవలు ఉన్నాయి. సంవత్సర క్రితం ఆరోజు ఉన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వద్ద వాళ్ల పంచాయతీ జరిగింది. ఆ పంచాయతీ తెగకపోవడంతో ఆకోపంలోనే ఈ హత్య జరింది. దీన్ని నేడు జగన్ రెడ్డి హత్యారాజకీయాలకు తెరతీశారు. ముస్లిం సోదరులకు టీడీపీ ఎప్పుడూ అండగానే ఉంది. వైసీపీ పాలనలోనే ముస్లిం సోదరులపై హత్యలు జరిగాయి. నంద్యాలలో అబ్దుల్ సలాం అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకున్నారు. టీడీపీ ఎప్పుడూ ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉంది. జగన్ రెడ్డి ఆయన ఉనికిని కాపాడుకోవడానికి శవరాజకీయాలు చేస్తున్నారు. ఎప్పుడూ కూడా టీడీపీ పార్టీ హత్యారాజకీయాలకు దూరంగా ఉంటుంది. టీడీపీ పార్టీ అలాంటి వారిని ఉపేక్షించదు.. హత్యారాజకీయాల్లో ఉంటే వారిపై కఠినంగా ఉంటాం. ఇప్పటికైన జగన్ రెడ్డి ఒక నిర్మాణాత్మకైన పాత్ర పోసించాలి. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయనకు సీఎం పదవిని ఇచ్చారు. ఆయనతోనే రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యం. హత్యతో సంబంధం ఉన్నవారు అందరూ జగన్ రెడ్డితో ఫోటోలు దిగారు. రాజకీయ నేతలతో ఫోటోలు దిగినంత మాత్రాన వారు కూడా దోషులు కారు. 36 రోజులకే తల్లికి వందనం అమలు చేయాలని మాట్లాడటం చాలా దారుణం. మేము చెప్పినట్లే ఒక్కోక్కటి అమలు చేస్తున్నాం.. తల్లికి వందనాన్ని కూడా అమలు చేస్తాం. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఒక్కసారే రూ. 1000 పెంచి పింఛన్ ఇచ్చారు. ఇకనైనా జగన్ రెడ్డి అసత్యాలను మానుకోని నిర్ణయాత్మకమైన రాజకీయం చేస్తే మేలు.

## యావత్ దేశం దృష్టికి రాష్ట్రంలో అరాచక పాలన

- ఆ దిశలోనే ఈనెల 24న ఢిల్లీలో సింబాలిక్ నిరసన
- అసెంబ్లీలో సమావేశాల్లోనూ ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి
- దారుణహత్యకు గురైన పార్టీ కార్యకర్త రషీద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం, వినుకొండలో మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి
- రాష్ట్రంలో పూర్తిగా దిగజారిన శాంతి భద్రతలు
- గత 45 రోజులుగా నరమేధం...ఆస్తుల విధ్వంసం
- పోలీసులు బాధ్యత మర్చి ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు
- రాష్ట్రంలో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాల్సి ఉంది
- ఆ పరిస్థితిని ప్రధాని, హోం మంత్రి, రాష్ట్రపతికి వివరిస్తాం
- మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి



**అమరావతి,జూలై 19 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో అలవి కాని హామీలు ఇచ్చిన చంద్రబాబు వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించడమే ఆయన లక్ష్యం. అందుకే దాడులు, హత్యలు, విధ్వంసాలు, అరాచకాలు. చంద్రబాబు వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. మా పార్టీ సానుభూతిపరులనూ ఆయన క్షమాపణ కోరాలి. పోలీసులు తమ బాధ్యత నిర్వర్తించేలా చూడాలని మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

**ఎవరిని అడిగినా చెబుతారు:** రాష్ట్రంలో ఈరోజు ఒక ఆటవిక పాలన సాగుతోంది. గత 45 రోజులుగా రాష్ట్రంలో పరిస్థితి ఏమిటన్నది ఏ సామాన్యుడిని అడిగినా కూడా, ఆ సామాన్యుడి నోటి నుంచి వచ్చే మాట ఒక్కటే.. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అన్నది లేదు అన్నది.

**టీడీపీ వారైతే చాలు..:** రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతోంది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వారు ఎవరైనా సరే, వారు తెలుగుదేశ్యం పార్టీ వారు అయితే చాలు, ఎవరినైనా సరే, పోయి కొట్టొచ్చు. ఎవరి ఆస్తిని అయినా ధ్వంసం చేయొచ్చు. ఎవరినైనా కూడా హత్య చేయొచ్చు. ఎవరి మీద అయినా హత్యాయత్నం చేయొచ్చు.

**నీచమైన సంస్కృతి:** తెలుగుదేశం పార్టీ వారు ఏం చేసినా కూడా, పట్టించుకోకుండా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తారు. అటు వైపు నుంచి ఇంకా ఎవరైనా కేసు పెడితే.. పోలీసులు దొంగ కేసులు కూడా బనాయిస్తారు అనే ఒక నీచమైన సంస్కృతి ఈరోజు రాష్ట్రంలో రాజ్యమేలుతోంది.

**ఇదేనా మీ పాలన?:** చంద్రబాబునాయుడుగారిని ఒకటే ఒకటి అడుగుతున్నాను. ఈ 45 రోజుల పాలనలో ఏకంగా 36 రాజకీయ హత్యలు జరిగాయి. 300కు పైగా హత్యాయత్నాలు జరిగాయి. ఇంకా తెలుగుదేశ్యం పార్టీ వారి వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. 560 చోట్ల ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారు. ఇంట్లో చొరబడుతున్నారు. ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. షాపులను కాల్చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులకు చెందిన చీనీ చెట్లు నరికేస్తున్నారు. 490 చోట్ల ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేశారు. ఇవి కాక 1000కి పైగా దౌర్జన్యాలు, దాడులు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 45 రోజుల తరవాత రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఇది.

**ఈ హత్య ఒక ఉదాహరణ:** ఆలోచన చేయమని నేను అడుగుతున్నాను. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి, ఈ రషీద్ కేసు ఒక ఉదాహరణగా తీసుకొండి. ఇదే జిల్లాకు ఇంతకు ముందు రవిశంకర్‌రెడ్డి అనే ఒక మంచి ఆఫీసర్ ఎస్పీగా ఉన్నారు. ఆయన సమర్థుడు. అయితే ఎన్నికల ముందు వీళ్లకున్న పలుకుబడితో ఆ ఆఫీసర్‌ను తప్పించేశారు. ఆ తరవాత వీళ్లకు కావాల్సిన బిందుమాధవ్ అనే ఆఫీసర్‌ను ఎస్పీగా తెచ్చుకున్నారు. ఈ బిందుమాధవ్ అనే అధికారి ఎంత అన్యాయస్తుడంటే.. చివరకు ఎన్నికల సంఘమే నిర్ణయం తీసుకుని ఆయన్ను సస్పెండ్ చేసింది. ఆ తరవాత ఎన్నికల సంఘమే.. మల్లికాగర్గ్ అనే అధికారిని జిల్లా ఎస్పీగా నియమించింది. అయితే చంద్రబాబునాయుడుగారు అధికారం చేపట్టగానే, ఆమెను పంపించేశారు. ఆ ఆఫీసర్ తెలుగుదేశం పార్టీ వారికి సహకరించదు లఅని చెప్పి, ఆమెను పంపించేసి, వీళ్లకు సంబంధించిన వ్యక్తి శ్రీనివాస్ అనే ఆఫీసర్‌ను జిల్లా ఎస్పీగా తెచ్చుకున్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**20-7-2024 శనివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : చతుర్దశి సా.6.00 వరకు
నక్షత్రం : పూర్వాషాఢ రా.1.49 వరకు
వర్జ్యం : ప.12.05 -1.37 వరకు
దుర్ముహూర్తం : ఉ.5.40 - 7.24 వరకు
రాహుకాలం : ప.8.55 - 10.32 వరకు
మంచి సమయం : ప. 9.50 నుండి 10.40 వరకు
సూర్యోదయం : 5.40కి
సూర్యాస్తమయం : 6.38కి






## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా బ్యాంకు, వ్యక్తి లేదా సంస్థ నుండి రుణం తీసుకుంటే, దానిని తిరిగి చెల్లించడం కష్టమవుతుంది. కాబట్టి ఈరోజు అప్పు తీసుకోకపోవడం మంచిది. మీ జీవిత భాగస్వామి నుండి మంచి మద్దతు పొందుతారు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా రంగాల్లో పురోగతి సాధిస్తారు. మీ నిర్ణయాధికారం వల్ల పూర్తి ప్రయోజనాన్ని పొందుతారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పని కూడా ఈరోజు పూర్తి కావొచ్చు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు వృథా ఖర్చులకు దూరంగా ఉండాలి. లేకుంటే మీ ఆర్థిక పరిస్థితిలో ఇబ్బందులకు గురవుతారు. ఈరోజు మీ పిల్లల నుండి కొన్ని శుభవార్తలను వినొచ్చు. అది మీకు సంతృప్తిని ఇస్తుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో చేసిన కష్టానికి సంబంధించిన ఉత్తమ ప్రయోజనాలను పొందుతారు. మీ పిల్లలపై మీ విశ్వాసం బలంగా ఉంటుంది. మీ తల్లి వైపు నుండి ప్రేమను పొందే బలమైన అవకాశం ఉంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి గురు మంగళ కలయిక వల్ల లాభదాయకమైన ఫలితాలొస్తాయి. మీరు అనేక మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొంటారు. సమాజంలో మీ గౌరవం పెరుగుతుంది. విద్యార్థులు పోటీ పరీక్షల్లో మంచి విజయం సాధిస్తారు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో అనుకూలంగా ఉంటుంది. కుటుంబ సభ్యుల నుంచి శుభవార్తలు వింటారు. బంధువుల నుంచి ఆర్థిక పరమైన విషయాల్లో సాయం పొందుతారు. మీ భాగస్వామితో కలిసి రోజువారీ అవసరాల కోసం షాపింగ్ చేయాలి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు శుభకార్యాలకు సమయం అనుకూలంగా ఉంటుంది. ఈరోజు మీ కుటుంబంలో వివాహ వేడుక ఉండొచ్చు. అందులో కుటుంబసభ్యులందరూ బిజీగా కనిపిస్తారు.

**వృశ్చిక రాశి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో అనేక అడ్డంకులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వ్యాపారులు అనేక రంగాల్లో విఫలమయ్యే అవకాశం ఉంది. ఈరోజు మీ కుటుంబంలో కొంత అసమ్మతి ఉండొచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో సానుకూల ఫలితాలొస్తాయి. మీకు ఆధ్యాత్మిక రంగాల్లో ఆసక్తి పెరుగుతుంది. పెట్టుబడులు పెట్టేందుకు ఈరోజు సమయం అనుకూలంగా ఉంటుంది. వ్యాపారులు మంచి లాభాలను పొందే అవకాశం ఉంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. మీ అత్తమామల నుండి కూడా గౌరవం పొందుతారు. మీరు వ్యాపారంలో కూడా ఆసక్తిని కలిగి ఉంటారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసే అవకాశం ఉంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా రంగాల్లో కొత్త ఆవిష్కరణలు చేసేందుకు తెలివితేటలు ఉపయోగిస్తారు. ఈరోజు మీ పరిమిత అవసరాలకు అనుగుణంగా మాత్రమే డబ్బు ఖర్చు చేయాలి.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీ కుటుంబ జీవితంలో గొడవలు జరిగే అవకాశం ఉంది. అయితే మీ తెలివితేటలతో వాటిని ముగిస్తారు. ఈ కారణంగా మీ కుటుంబంతో సంతోషంగా ఉంటారు.

## కనీస సౌకర్యాలు లేక వెలవెలబోతున్న శుక్రవారం సంత





**పెడన,జూలై 19 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలో శుక్రవారం నాటికి సంత అంటే సందడే సందడిగా ఉండేది. అది ఒకప్పటి మాట. ఇప్పుడు చూస్తే వెలవెల పోతుంది. ఒక్క పెడన పట్టణ ప్రజలకే కాకుండా పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన వందలాది మంది కుటుంబాలకు ఈ సంత ఆసరాగా ఉండేది. ఉప్పు చేపలు ఎండు చేపలు ఇతర నిత్యవసర సరుకులు కూడా ఇక్కడ విక్రయించబడేవి. ఫలితంగా పురపాలక సంఘానికి కూడా ఆదాయం సమకూరేది. ఇప్పుడంటే రవాణా సౌకర్యాలు పెరిగాయి. గతంలో అయితే వారానికి ఒకరోజు పెడన వచ్చి సంతలో సరుకులు కొనుక్కుని వెళ్ళేవారు. అలాంటిది పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సంత నడుస్తున్న ప్రదేశంలో సరైన సౌకర్యాలు లేకపోవడం కూడా ప్రభావాన్ని కోల్పోవడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. వాతావరణం అనుకూలంగా లేనప్పుడు సంతలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. వ్యాపారానికి వచ్చినవారు మధ్యలోనే తిరిగి వెళ్ళిపోయే పరిస్థితి ఏర్పడింది. పురపాలక సంఘం అధికారులు స్పందించి వ్యాపారం చేసుకునే వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

● రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విజ్ఞప్తి



**నూజివీడు,జూలై 19 (వార్తాప్రభ) :** రెండు రోజులనుండి ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు పాటించాలని మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలకు భారీ వర్షాల కారణంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మా కార్యదర్శి దృష్టికి తెలియజేయాలని సూచించారు. తెలియజేసిన మరుక్షణమే సంబంధించిన అధికారులకు అదేశించి తక్షణ చర్యలు చేపడతామని అన్నారు. వరదల సమయంలో ముఖ్యంగా కలుషిత నీరు త్రాగడం ద్వారా అతిసార వ్యాధి వచ్చే అవకాశం ఉంది. విద్యుత్ స్తంభాలు విరగడంతో విద్యుత్ అంతరాయం భారీ చెట్లు విరగడంతో రవాణా అంతరాయం కలగడం ప్రమాదాలు జరగడం మరియు విష సర్పాలు ఇళ్లలో ప్రవేశించకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఆహార కొరత ఉన్న మరియు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన ఎటువంటి ప్రమాదం ఎదురైన వెంటనే మంత్రివర్యుల కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాలని, 24 గంటలు తమ సిబ్బంది మంత్రివర్యుల క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారియొక్క సేవలు వినియోగించుకోవలని నియోజకవర్గ ప్రజలకు సూచించారు, వరదలకు సంబంధించిన పలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల ప్రభుత్వ శాఖల ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ అధికారుల్లో ముఖ్యంగా వైద్య, రెవెన్యూ, విద్యుత్, రవాణా శాఖ, ఆహార భద్రత, ఎన్.డి.ఆర్.ఎఫ్. శాఖల కు సంబంధించి అధికారులందరూ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ఏ విధమైన ఇబ్బందులకు గురికాకుండా కాపాడడానికి సంసిద్ధంగా ఉన్నారని నా నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజానీకం ఆధర్యపడకుండా వారి సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. 24 గంటలు అందుబాటులో ఉండే మంత్రివర్యుల కార్యదర్శి ఫోన్ చేయవలసిన నెంబర్: 8522007645, 90526 44606






## ముస్తాబాద్ బాబా దేవాలయంలో ఈనెల 21న గురుపూర్ణిమ వేడుకలు..



**విజయవాడ,జూలై 19 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఆదివారం 21వ తేదీన గురు పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి జి వి ఎస్ పద్మావతి ట్రస్టీలు సీనియర్ జర్నలిస్టు నిమ్మ రాజు చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి స్వరూప శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రీతిగా శ్రీ చక్ర నవావర్ణార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర పూజ రుతికవారుణ, మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు, శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కలసాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, లక్ష్మీ గణపతి పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం జరుగుతాయని ఆలయ చైర్మన్ పద్మావతి తెలిపారు. యాజ్ఞాక బ్రహ్మ శ్రీకరం మురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ పద్మావతి కోరారు.

## శాకంబరీ దేవిగా అమలేశ్వరి అమ్మవారు



**పెడన,జూలై 19 (వార్తాప్రభ) :** కృష్ణజిల్లా పెడన మండలం దావోజీ పాలెం గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ విజయ అమలేశ్వరి దేవి ఆలయంలో శాకంబరీ ఉత్సవాలు మొదటిసారి కావడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంకెం వారి ఆడపడుచుల చేత ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారికి సారె సమర్పించడం జరిరుగుతుంది. ప్రతి 11 సంవత్సరలకు ఒకసారి ఈ ఆలయం లో అమ్మవారి నగరోత్సవం అత్యంత భక్తి శ్రద్దలతో జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మెడికల్ క్యాంపులు అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. శాకాంబరి ఉత్సవాల్లో భాగంగా మొదటి సారి అమ్మవారికి కూరగాయలు పండ్లతో అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రముఖ నేత్ర వైద్యులు డా.అంకెం శ్రీనివాస్ ఆలయ సెక్రెటరీ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అంకెం శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు..

## జనార్ధన్ క్యారేజ్ పోస్టరు విడుదల





**కాకినాడ,జూలై 19 (వార్తాప్రభ) :** నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ టిడి జనార్ధన్ ఆశీస్సులతో ఈరోజు తెలుగుదేశం జాతీయ పార్టీ కార్యాలయంలో రాజకీయ చాణక్యులు మా అన్న టీడీ జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిసి అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 800వ రోజు విడుదల చేశారు. ఆయన చేతుల మీదుగా సభ్యత్వం కార్డులు తీసుకుని ఈ కార్యక్రమంలో టీడీ జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్రమంతటా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు వెలకట్టలేనివి కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న ఫౌండేషన్ సభ్యులందరికీ తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు లోకేష్ నేను ఎప్పుడు పార్టీకి కార్యకర్తలకు ఫౌండేషన్ సభ్యులకి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాష్ట్ర కమిటీ పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగులు ఆందోళన..



**కాకినాడ,జూలై 19 (వార్తాప్రభ) :** కాన్ఫెడరేషన్ కేంద్ర ప్రభుత్వఉద్యోగులు & వర్కర్స్ సమాఖ్య న్యూఢిల్లీ పిలుపు ననుసరించి కాకినాడ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద శుక్రవారం తమ డిమాండ్ల సాధనకు లంచ్ హవర్ లో ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వఉద్యోగులకు 8వ వేతన సంఘం వేయాలని, కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు పరచాలని, కొవిడ్ టైంలో ఆపివేసిన 18 నెలల డిఏ,డిపి వెంటనే రిలీజ్ చేయాలని, కమ్యూటేషన్ పెన్షన్ పరిధి 12 సంవత్సరాలు తగ్గించాలని, కంపాసినేట్ అపాయింటెమెంట్ పై వున్న 5%సీలింగ్ ఎత్తివేయాలని ఖాళీగా ఉన్న అన్నిపోస్ట్ లు బర్తీ చేయాలి 6అల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ గ్రూప్ సి గుర్తింపు వెంటనే పునరుద్ధరించాలని, క్యాజువల్ & జిడిఏస్ ఉద్యోగులకు డిపార్ట్ మెంట్‌ఉద్యోగులకు వచ్చే అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందిచాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంనకు ఎన్ఎఫ్పిఇ పోస్టల్ ఉద్యోసంఘ నాయకులు డివిజనల్ కార్యదర్శి P3 పి.సాగర్,యస్ యస్.అన్నపూర్ణేశ్వర రావు నాయకత్వం వహించారు. అల్ ఇండియా పోస్టల్ & అర్.ఏమ్.ఏస్ పెన్షనర్స్ అసోసియేషన్ కాకినాడ డివిజన్ కార్యదర్శి తురగా సూర్యారావు మద్దతు తెల్పి నారు. తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.






## ఆక్వా రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి: మంత్రి సుభాష్





**అమలాపురం,జూలై 19 (వార్తాప్రభ) :** ఆక్వా రైతుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకు వెళ్తా- మంత్రి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గంలోని మూడు మండలాల ఆక్వా రైతుల సమావేశం రామచంద్రపురం పట్టణంలోని లైన్స్ కళ్యాణ్ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఆక్వా రైతులు వారి సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తానని అదేవిధంగా ఆక్వా రైతులు వ్యవసాయాన్ని నియమ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చేయాలని తెలియజేశారు. రైతులు వారి సమస్యల పట్ల మంత్రి సుభాష్ కి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మత్స్య శాఖ అధికారులు,మూడు మండలాలకు సంబంధించిన రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూకే ఇంచార్జి వీసీగా డా.మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ,జూలై 19 (వార్తాప్రభ) :** జేఎన్టీయూకే ఉపకులపతిగా డా.కడియాల వేంకట సుబ్రమణ్య గణపతి(కెవిఎస్జీ) మురళీకృష్ణ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జేఎన్టీయూకే ప్రధాన పరిపాలనా భవనంలో వీసీ ఛాంబరులో బాధ్యతలు స్వీకరించిన ఆయనను పలువురు ఉన్నతాధికారులు,మాజీ వీసీ డా.జీవిఆర్ ప్రసాద రాజు, నన్నయ్య వీసీ డా.కె.పద్మరాజు, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది అభినందించారు. రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాలకు ఇన్చార్జి ఉపకులపతులను నియమిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్ గురువారం ఉత్తుర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జెఎన్ టియుకె ఓడిఎల్, ఓఎల్ డైరెక్టర్, సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. కెవిఎస్.మురళీకృష్ణ జెఎన్ టియుకె యూనివర్శిటీకి ఇన్చార్జి ఉపకులపతిగా నియమితులయ్యారు. ప్రొ.కెవిఎస్.మురళీకృష్ణ ప్రస్తుతం ఓడిఎల్ ,ఓఎల్ డైరెక్టరుగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్గా విధులు నిర్వర్తిస్తుండగా గతంలో డైరెక్టర్,అకడమిక్ ప్లానింగ్, నరసారావుపేటలోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసారావుపేట (యుసిఇఎన్) ప్రిన్సిపాల్ గాను విధులు నిర్వర్తించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో వర్సిటీని అభివృద్ధి పథంలోకి తీసుకువెడతానని తెలిపారు.

## నూజివీడులో అపరిశుభ్రత వాతావరణంలో కొబ్బరి బొండాల విక్రయం.....

### కొబ్బరి నీరు బాటిల్ లో ఈగ ప్రత్యక్షం...





**నూజివీడు,జూలై 19 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణం మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో అపరిశుభ్రతవాతావరణంలో కొబ్బరి బొండాల విక్రయం... పట్టించుకోని నూజివీడు మున్సివల్ సిబ్బంది కొబ్బరిబొండాల నీటిలో ఈగ... ఆందోళనలో నూజివీడు పట్టణ ప్రజలు.. జిల్లా మరియు డివిజన్ ఉన్నతాధికారులకు ప్రజల ఫిర్యాదు... నూజివీడు, జులై 19 మారుతున్న వాతావరణానికి పలు గృహాలల్లో చిన్నపిల్లల నుండి ముదు సరి వయసుగల వారు ఆనారోగ్యాలకు గురిఅవుతున్నారు. అయితే పలు గృహాలల్లో పలువురు కొబ్బరి నీరు కొనుగోలు చేయడానికి పట్టణంలోని కొబ్బరినీరు విక్రయించే షాపుల దగ్గరకు వస్తే అక్కడ ఉన్న వాతావరణా న్ని చూసి పట్టణ ప్రజలు భయపడిపోతున్నారు. వరిశుభ్రమైన వాతావరణంలో విక్రయించవలసిన కొబ్బరి బొండాలను ఇటీవలన నూజివీడు మున్సిపల్ సిబ్బంది పలు ప్రాంతాలల్లో ఆయా షాపులపై ఉన్న నాపరాళ్ళను సదరు దుకాణాదారుని ఖర్చుతో తొలగింపచేసి అందులో ఉన్న మురుగును ఆయా దుకాణాల బయటపాం పోయడం జరిగింది. ఇటీవల కురుస్తున్న భారీవర్షాలవలన ఆమురుగునీరు ఆయాదుకణాల ముందునిల్వ ఉండిపోవడంతోపాటు అక్కడ దోమలు ఈగలు ముసురుకుని భరించరాని మురుగుకంపు కొడుతుంది. అయితే ఆమురుగు షాపు ముందు ఉన్నా అక్కడే కొబ్బరిబొండాలను వారి ఇష్టమొచ్చిన ధరకు విక్రయిస్తున్నా తప్పనిసరిపరిస్థితులలో ఖరీదుచేయవలసివస్తుందని పలువురు పట్టణ ప్రజలు వాపోయారు. అయితే ఇటీవల నూజివీడు పట్టణానికి చెందిన ఒక వ్యక్తి మున్సిపల్ కార్యాలయానికి సమీపములో ఉన్న దుకాణంలో కొబ్బరి నీరు ఖరీదు చేస్తే ఒక కొబ్బరి బొండాం బాటిల్లోలో ఈగ ప్రత్యక్షమైందని వాపోయారు. ఈ విషయాన్ని నూజివీడు పట్టణ మున్సిపల్ శానిటరీ సిబ్బందికి తెలిసినా నేటివరకు సదరు వ్యక్తిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమనిసదరు వ్యక్తి తెలిపారు. ఇప్పటికైనా నూజివీడు మున్సిపల్ శానిటర్ సిబ్బందిస్పందించి నూజివీడు పట్టణంలో ఏవస్తునైనా అపరిశుభ్రత వాతావరణంలో ఎవరైన విక్రయిస్తుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు పట్టణ పరిధిలో షాపులముందు ఉన్న మురుగును తీసివేసి తగినచర్యలుతీసుకో పలువురు పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాజీ సర్పంచ్ మాతృమూర్తి దశదినకర్మకు ఎమ్మెల్యే కసిరెడ్డి

**హైదరాబాద్/ఎల్బీనగర్/జులై 19 (వార్తాప్రభ):** రంగారెడ్డి జిల్లా



తలకొండపల్లి మండల పరిధిలోగల బ్రాహ్మణపల్లి గ్రామం మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య మాతృమూర్తి మైసమ్మ దశదినకర్మ శుక్రవారం వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# భావి భారత పౌరులను తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

■ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూలై 19 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లోని ప్రభుత్వ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ పదవి విరమణను పురస్కరించుకొని వారి ఆహ్వానానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం కార్పొరేటర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ గత 7 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో తన విధులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు శివరాజ్ ని అభినందించారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ప్రధానంగా ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకోని దాన్ని సాధించడం కోసం నిరంతరం కఠోరంగా శ్రమ చేయాలని వివరించారు. ప్రస్తుత సమాజంలో సామాజిక మధ్యమాల ప్రభావం విద్యార్థుల పై,యువత పై విపరీతంగా ఉందని దాని బారినుంచి విద్యార్థులను బయటికి తీసువస్తే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని దిశా నిర్దేశం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల కొరకు ఎంతో కృషి చేసారని,వారు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆయన ప్రార్దించారు. పాఠశాల అభివృద్ధికి మరియు వారితో ఉన్న మధుర జ్ఞాపకాలను, అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,కె ఎన్ రాములు, దివాకర్ రెడ్డి,నర్సింహా, మహేష్, సుభాష్,దివ్య, నిరూప,తుకారామ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్,ఎం.ఈ.ఓ వెంకటయ్య, శ్రీనివాస రావు,పాండురంగ రెడ్డి,విష్ణు వందన,హిమ బిందు,శోభా రాణి,సుజాత,ఎస్ అశ్విన్, తదితర పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మంచి మాటలు



పదే పదే తప్పులు
చేసినచో ఇడుములు
దిద్దుకుంటే భువిని
వర్ధిల్లును బ్రతుకులు
గర్వించే మనుషులు
గాయపర్చు మనసులు
అట్టి వారి స్నేహము
అక్షరాల మోసము
మనసు విరచు మాటలు
మానుకుంటే మేలులు
లేకున్న బంధాలు
అవుతాయి ముక్కలు
శ్రీరంగ నీతులు
నీటి మీద రాతలు
వద్దు వద్దు కోతలు
ఉండలోయ్! చేతలు
తవ్వ రాదు గోతులు
వెదక రాదు లోపాలు
పచ్చని కాపురాల్లో
పోయరాదు నిప్పులు

**-గద్వాల సోమన్న**
9966414580

## అధికారులు చేయకపోతే సొంత నిధులతో చేయిస్తా

**బిజెపి నేత రవికుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి,జూలై 19 (వార్తాప్రభ): లింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డినగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక డ్రైనేజీ పొంగిపోర్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక కాలనీ వాసులు తెలియజేయగా లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, బీజేపీ శ్రేణులతో కలిసి పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి



అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాలనీలో కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ,చాలా వరకు పూర్తిగా పాడైపోయాయని,లైను మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు,కాలనీ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడగా వారు సత్వరమే పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు,వారు చేయలేని పక్షంలో తన సొంత నిధులతోనైనా పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజుశెట్టి,రమేష్, నరసింహా, నర్సింగ్ యాదవ్,నీలకంఠ రెడ్డి, అజరత్,సిద్దు,రాజమణి, మీనమ్మ, కృష్ణవేణి,జ్యోతి ,మహేష్,శ్యామ్,స్వప్న, అంకమ్మ,స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై వినతి!!

■ తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించండి ■ శుభ్రత కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టండి

■ కన్నూరి సతీష్ కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ రామగుండం: జులై 19 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కు అందజేశారు ఆ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. డివిజన్ ప్రజలు తాగునీటి సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించి తాగునీరు అందించాలని విజ్ఞప్తి పత్రంలో కోరినట్లు వివరాలను తెలియజేశారు కార్పొరేటర్. అలాగే వర్షాకాలం నేపథ్యంలో డివిజన్లో ఏర్పడిన అపరిశుభ్రతను తొలగించడానికి స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# బోనం నెత్తిన ఎత్తిన ఎమ్మెల్యే ఠాకూర్!!

■ అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలి ■ ఆషాడ బోనాలు ఘనంగా జరుపుకున్న సింగరేణి కార్మికులు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 19 (వార్తాప్రభ ప్రతినిధి)** ఓసిపి త్రీ గనిలో శుక్రవారం ఆషాడ బోనాలను సింగరేణి కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరై నెత్తిన బోనం ఎత్తి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... .అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి అని ఆకాంక్షించారు. వేడుకలలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించినదని ఎమ్మెల్యే అన్నారు. ఇంకా ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి కార్మికులు పాల్గొనారు.

# సాయి ఎక్సలెంట్ పాఠశాలలో నవోదయ ప్రవేశ పరీక్ష శిక్షణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వార్తా ప్రభా (ప్రతినిధి) జూలూరుపాడు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అత్యంత ప్రతిష్టాత్మకమైన నవోదయ ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ విడుదల అయిందని. జూలూరుపాడు సాయి ఎక్సలెంట్ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నవోదయ ప్రవేశ పరీక్ష శిక్షణ కోసం జూలూరుపాడు మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తక్కువ సమయంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, జూలై 18 నుండి తరగతులు ప్రారంభం అవుతాయని, ఈ ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించిన వారికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9441700094, 9440296832 సంప్రదించాలని తెలిపారు

# మున్సిపాలిటీలో నిర్వహించిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలి

■ టెండర్ల నిర్వహణపై ఎమ్మెల్యే స్పందించాలి ■ టెండర్లు రద్దు చేయకపోతే కొత్తగూడెం బంద్ కు పిలుపునిస్తాం ■ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకుల డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల నిభందనలకు విరుద్ధంగా నిర్వహించిన వారాంతపు సంత,దినసరి మార్కెట్, కబేళాల టెండర్లు తక్షణమే రద్దు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తాటిపల్లి రెసిడెన్సీ హాల్లో టిపిసిసి సభ్యులు,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే.బాలశౌరి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల మున్సిపాలిటీ పాలకవర్గం పనితీరుపై స్థానిక ఎమ్మెల్యే తక్షణమే సమీక్ష జరపాలని వారు డిమాండ్ చేశారు. కోట్ల రూపాయల అవినీతి జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. అధికారులు కాంట్రాక్టర్ లతో కుమ్మక్కై కనీస నిభందనలు పాటించకపోవడం మూలంగా మున్సిపాలిటీకి సుమారు రూ.60 లక్షల రూపాయలు గండి పడిందని ఆరోపించారు. పాలకవర్గ అవినీతి,అక్రమాలను ప్రజలకు ఇంటింటికీ తెలియజేస్తామని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ అవినీతికి పాల్పడిన అధికారులు ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు పెట్టాలని పేర్కొన్నారు. కొత్తగూడెంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలపై దశలవారీ ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. పట్టణ అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా చేశారు. ఈసమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూసపాటి శ్రీనివాస్,బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్,మొహమ్మద్ జలాల్,సిపిఎం పట్టణ నాయకులు,డి.వీరన్న,బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్,ఆదివాసీ ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర,ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్,బీసీ సంఘం నాయకులు కురిమిల్ల శంకర్,ప్రసాద్,కౌన్సిలర్లు తంగెళ్ళ లక్ష్మణ్,తలుగు అనిల్,బీఆర్ఎస్ నాయకులు మోరే భాస్కర్, వినయ్,న్యాయవాది సాదిక్ పాషా,కుల,యువజన,విద్యార్థి,మహిళా సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు

# డాన్ బాస్కో లో సామూహిక అక్షరాభ్యాసం

■ పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించిన ఎంఈఓ పుష్పలత



**ఇబ్రహీంపట్నం జూలై 19(వార్తా ప్రభ ప్రతినిధి):-** గుంటుపల్లి డాన్ బాస్కో ఉన్నతపాఠశాలలో పిల్లలకు సాముహిక అక్షారాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలవిద్యాఅధికారిణి పుష్పలత పాల్గొన్నారు. ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పిల్లలచేత అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ఈ ప్రపంచాన్ని మార్చేశక్తి కేవలం చదువుకు మాత్రమే ఉందన్నారు. పిల్లల చదువుల పై తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు, మొలకువలు గురించి అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫా.ప్రకాష్ మాట్లాడుతూ చదువు మనిషి జీవితానికి ఒక నిచ్చెన లాంటిది అన్నారు. ఎంత చదివి ముందుకు వెళ్ళితే అంత జీవితంలో ఎంత స్థాయికి తీసుకు వెళ్తుందన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫా జార్జ్, క్యాంపస్ ఇన్ ఛార్జ్ వై.వి.రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# బోనాల పండగ ఏర్పాట్లను పరిశీలించిన శంభీపూర్ క్రిష్ణ



**దుండిగల్ జూలై 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి శంభీపూర్ లోని అమ్మవార్ల ఆలయం వద్ద ఆదివారం బోనాల పండుగ ఉన్నందున కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

# అనుమతులు లేకుండా ప్రవేట్ పాఠశాల

■ ఇష్టారాజ్యంగా అడ్మిషన్లు ■ నిబంధనలకు పాతర ?
■ హౌసింగ్ బోర్డులో శ్రీ చైతన్య ప్రవేట్ పాఠశాల దందా ?
■ ప్రైవేట్ పాఠశాల పై నిఘా పెట్టని విద్యాశాఖ అధికారులు..



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చుంచుపల్లి, చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ లోని సంపాదన ధ్యేయంగా అనుమతులు లేకుండా శ్రీ చైతన్య పాఠశాల కొనసాగుతున్నట్టు సమాచారం విద్యార్థులు తల్లిదండ్రులు కొందరు పాఠశాలకు పర్మిషన్ లేదంట అని అడగగా అప్లై చేశాము ఫైల్ అధికారికాదుంది అంటున్నారని హౌసింగ్ బోర్డ్ లో పాఠశాల అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న పట్టించుకునే అధికారులు లేకపోవడం శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం ఇష్టారాజ్యంగా నడుపుతున్నారని నిబంధనలకు పాతర వేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి అనుమతులు లేకుండా పాఠశాల నడుపుతున్న వేలకు వేలు ఫీజులు బుక్స్ అమ్మకాలు చేస్తున్నా అటువైపు కన్నెత్తి చూడని అధికారులపై అనుమానాలు ఎన్నో ఉన్నాయి ఇంత జరుగుతున్న విద్యాశాఖ ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి జిల్లాలో ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు నిబంధనలకు పాతర వేసి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు వారికి కొందరి అధికారులు అండదండలు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి అనుమతులు లేకుండా అక్రమార్జనే ధ్యేయంగా క్వాలిటీ ఎడ్యుకేషన్ పేరుతో దందా చేస్తున్నారని ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల్ని కాకుండా పెద్ద మొత్తంలో నిర్ణయించి విద్యార్థుల తండ్రులపై భారం మోపుతున్నారని దీనిపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు అందిన పట్టించుకోవట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి ఇకనైనా ఆ పాఠశాలపై చర్యలు తీసుకుంటారా అనేది వేచి చూడాలి

# రుణమాఫీతో రైతులకు మేలు

**తలకొండపల్లి మండల పరిధిలో రుణమాఫీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**





**హైదరాబాద్ /ఎల్బీనగర్,జూలై 19 (వార్తాప్రభ):** రైతులకు ఆర్థిక ఇబ్బందులు తొలగించడంతోపాటు రైతులకు మేలు చేసేందుకే రుణమాఫీ చేస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 2లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో లక్ష లోపు ఉన్న రుణాలను మాఫీ చేసిన సందర్భంగా శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి,చౌదర్ పల్లి, గట్టిప్పల్ పల్లి లో నిర్వహించిన రైతు రుణమాఫీ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందంగా పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్ జూలై 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖా అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రెండున్నరేళ్ల వయసు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని, చదువు, ఆరోగ్యంతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు.. నూతన బోధన పద్ధతులతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రతి అంశంలోనూ మెరుగుపడుతున్నాయని, ఓ వైపు అంగన్‌వాడీ కేంద్రాలను కొత్త విధానంలోకి తీసుకురావడంతో పాటు, మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 'అమ్మ మాట%-% అంగన్‌వాడీ బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, అదే విధంగా గర్భిణీలు, బాలింతలు, చంటి పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు గురించి తెలియజేసి, చిన్నారులకు, వారి తల్లులకు ఆపిల్ పండ్లు, అరటి పండ్లు, బిస్కెట్లు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, సీతారాం రెడ్డి, యుద్ధం రెడ్డి, జీతయ్య, సత్తి రెడ్డి, ఏ శంకర్, కె నారాయణ, బల్ రెడ్డి, రాంచందర్ నాయక్, హరి నాయక్, శంకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వీర రెడ్డి, వెంకటేష్ పటేల్, గోంగుల నవీన్, జీతూ, రాజేందర్, సాయి రాజ్, మురళి, ప్రశాంత్ రెడ్డి, కె .లచ్చి రెడ్డి, కె .వీర రెడ్డి, జితేందర్ రెడ్డి, పరమేష్, శ్రీనివాస్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## విజయసాయిరెడ్డి ఒంటరి పోరాటం ?

వైసీపీలో నంబర్ టూగా ఉంటూ వచ్చిన వి విజయసాయిరెడ్డి ప్రభ నెమ్మదిగా కరిగిపోతోందా అన్న చర్చ మొదలైంది. ఆయన ఒకనాడు జగన్ కి సర్వస్వంగా ఉండేవారు. జగన్ తో పాటు పదహారు నెలల పాటు జైలు జీవితాన్ని అనుభవించి వచ్చిన విజయసాయిరెడ్డి 2019లో వైసీపీని అధికారంలోకి తీసుకుని రావడంతో అత్యంత కీలకమైన భూమిక పోషించారు. అటువంటి ఆయన పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉత్తరాంధ్రాలో రీజనల్ కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు. మూడేళ్ళ పాటు ఉన్న తరువాత 2022లో ఆయనను తప్పించి వైవీ సుబ్బారెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించారు. దాని వెనక వైసీపీలో విజయసాయిరెడ్డి అంటే పడని వారే ఇలా హైకమాండ్ కి చెప్పి చేయించారు అని అంటారు. ఇక ఆనాటి నుంచి విజయసాయిరెడ్డికి గుర్తింపు తగ్గింది. 2024 ఎన్నికల్లో నెల్లూరు నుంచి విజయసాయిరెడ్డి ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. వైసీపీ కూడా ఓటమి పాలు అయింది. ఇక వైసీపీకి 2016 నుంచి 2024 వరకూ ఎనిమిదేళ్ళ పాటు పార్లమెంటరీ పార్టీ నేతగా ఉంటూ వచ్చిన విజయసాయిరెడ్డిని ఆ పదవి నుంచి తప్పించి ఆ బాధ్యతలు వైవీ సుబ్బారెడ్డికి ఇచ్చారు. రాజ్యసభలో వైసీపీ పక్ష నేతగా మాత్రమే ఆయన ప్రస్తుతమున్నారు. ఆరున్నర పదుల వయసులో విజయసాయిరెడ్డి ఎవరూ ఎదుర్కోని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఒక మహిళా అధికారితో ఆయన బిడ్డను కన్నారన్న ఆరోపణలు మానసికంగానే కాదు అన్ని విధాలుగా ఆయన్ని ఇబ్బంది పెడుతున్నాయి. అదే సమయంలో భూ దందా ఆరోపణలు కూడా ఆయన మీద కూటమి నేతలు చేస్తున్నారు. విశాఖలో కొద్ది రోజుల క్రితం విజయసాయిరెడ్డి మీడియా మీటింగ్ పెట్టి మరీ తనను తాను రక్షించుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఎంత దాకా అయినా పోరాడుతాను అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఆయన వైసీపీలోని కొంతమంది తనను ప్రతిపక్షంతో కలసి ఇబ్బందులకు గురి చేశారు అని కూడా హాట్ కామెంట్స్ చేశారు. ఇవన్నీ పక్కన పెడితే విజయసాయిరెడ్డికి ఈ క్లిష్ట పరిస్థితులలో పార్టీ నుంచి మద్దతు అయితే పెద్దగా రాకపోవడాన్ని అంతా చర్చిస్తున్నారు. ఆయన సైతం ఇదే విషయం మీద బాధ పడుతున్నారని అంటున్నారు. పార్టీ కోసం ఎంతో చేశామని ఈ సమయంలో తనకు సపోర్ట్ గా ఎవరూ లేకపోవడంతో ఒంటరి అయ్యామని ఫీల్ అవుతున్నారని ప్రచారం సాగుతోంది. అయితే విజయసాయిరెడ్డి మీద ఇంతటి నింద పడిన నేపథ్యంలో ఆయన తానుగా ఒంటరి పోరాటం చేయాల్సిందేనా అన్నది కూడా అంతా చర్చించుకుంటున్నారు. విజయసాయిరెడ్డి మీద ఇదే అదనుగా టీడీపీ కూటమి బాణాలను ఎక్కు పెడుతోంది. నారా లోకేష్ అయితే ఎక్స్ ద్వారా ట్వీట్ చేస్తూ విజయసాయిరెడ్డిని విమర్శిస్తే నెల్లూరు జిల్లాకే చెందిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అయితే రాజకీయాలకే విజయసాయిరెడ్డి అనర్హుడు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మరి రాజకీయంగా కష్టకాలంలో ఉన్న విజయసాయిరెడ్డి ఎలా బయటపడతారో చూడాలి. ఇదే క్రమంలో ఆయన సంచలన నిర్ణయాలు ఏమైనా తీసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయసాయి రెడ్డి పై చర్యలు తీసుకోవాలి!!!




**మచిలీపట్నం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శుక్రవారం మీడియా సంస్థల యాజమాన్యం పైన, మీడియా జర్నలిస్టుల పైన వైసిపి పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు శాంతియుత నిరసన తెలియజేశారు. ఈ శాంతియుత నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులకు మద్దతుగా ఎన్డీఏ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ మాట్లాడుతూ వైసిపి పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి విశాఖపట్నంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జర్నలిస్టుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. ఎండ వాన లెక్కచేయకుండా సమాజంలో జరిగే విషయాలను, సమస్యలను నిష్పక్షపాతంగా తెలియజేసే గురుతర బాధ్యత మీడియాదని వారిపై మాటల దాడికి పాల్పడటానికి ఖండించారు. ప్రస్తుత రోజుల్లో గన్ను కంటే పవర్ఫుల్ పెన్నని విజయ సాయి రెడ్డికి గుర్తు చేశారు. పదిమందికి చెప్పే ప్రజా ప్రతినిధి అయి ఉండి మీడియా వ్యక్తుల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల నుంచి చేసిన అన్యాయాలని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా సమీక్షించి శ్వేత పత్రం విడుదల చేస్తారని అవినీతికి పాల్పడిన వైసిపి నాయకులు జైలుకు వెళ్ళటానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి వెళ్లి మీడియా యాజమాన్యాలపై మీడియా జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయసాయిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎస్పీ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, జనసేన నగరపాలక అధ్యక్షులు గడ్డం రాజు, మాజీ డిప్యూటీ మున్సిపల్ చైర్మన్ కాశీ విశ్వనాథ్, బ్రాహ్మణ సంఘ పార్లమెంట్ నాయకులు ఫణి కుమార్, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ మతిన్, ఏఐటీయూసీ నాయకులు ఫిలిప్ ఆయా మీడియా సంస్థలకు చెందిన పలువురు విలేకరులు తదితరులు పాల్గొన్నారు..

## గన్నవరం విమానాశ్రయం నుంచి పలు సర్వీస్లు ఆలస్యం.....



**గన్నవరం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సాంకేతిక లోపం వల్ల ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్వేర్ సర్వర్లు నిలిచిపోతున్నాయి. దీనివలన పలు విమాన సర్వీసులు ఆలస్యం అవుతుండటంతో బోర్డింగ్ ప్రాసులపై, మాన్యువల్ గా రాసి పంపించడం జరుగుతుందని లిగన్నవరం ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ ఏకే లక్ష్మీ కాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. రోజు కు గన్నవరం నుండి 23 విమాన సర్వీసులు వివిధ ప్రదేశాలకు బయలుదేరి వెళ్ళవలసి ఉన్నాయనీ, కానీ ఇప్పటి వరకు 13 విమాన సర్వీసులు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లాయన్నారు. 7 విమాన సర్వీసులు ఆలస్యంగా బయలుదేరి వెళ్లాయని, ఇదే ఆలస్యం సాయంత్రం వరకు కొనసాగితే ప్రయాణికులు ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయనీ పేర్కొన్నారు. క్లౌడ్ సర్వర్, మైక్రోసాఫ్ట్ సాంకేతిక లోపం వల్ల ఉదయం నుంచి మరి కొన్ని విమాన సర్వీసులు ఆలస్యం అవుతాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాలలో విమాన సర్వీసులకు ఇదే పరిస్థితి అన్నారు. ఇప్పటికే ఆన్లైన్లో బుకింగ్ చేసుకుని వస్తున్న విమానయాన ప్రయాణికులకు, మాన్యువల్ గా బోర్డింగ్ పాసులు ఇస్తున్నామన్నారు. గన్నవరం విమానాశ్రయంలో టికెట్ల కౌంటర్లో ప్రయాణికులకు టికెట్లు నిలిపివేశమన్నారు. ఇదే ప్రాబ్లం రెండు మూడు రోజులు కొనసాగితే, విమాన సర్వీసులు నడపడం కష్టనన్నారు. క్లౌడ్ మైక్రోసాఫ్ట్ సాంకేతిక లోపం త్వరితగతిన పునరుద్ధించాలని కోరుకుంటున్నాం అన్నారు.

## వర్షాకాలంలో మరగ్గాచి చల్లార్చిన నీరు తాగండి..మీ ఆరోగ్యం కాపాడుకోండి

### డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీలో టిడిపి మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య






**విజయవాడ పశ్చిమ జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శుక్రవారం డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగావర్షాకాలంలో మరగ్గాచి చల్లార్చిన త్రాగునీరు సేవించాలని ప్రజలకు మాజీ కార్పొరేటర్ యేదు పాటి రామయ్య తెలియ చేశారు. శుక్రవారం భవానిపురం ప్రాంతంలోడెంగ్యూ వ్యతిరేక మాసో త్సోవం లో భాగంగా, ఫ్రైడే డ్రై డే సందర్భంగా డెంగ్యూ, డయేరియా, చికెన్ గున్యా వ్యాధులు రాకుండా పరిసరాలను, త్రాగే నీరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేషన్ అధికారులతో కలిసి 300,450 ఎస్ ఎఫ్ టి కాలనీ లో ఇళ్ల మధ్య ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు నిలవ ఉంచ రాదని, ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హెలెన్ , డాక్టర్ రాజా, స్థానిక సానిటరీ ఇన్స్పెక్టర్ బ్రహ్మారెడ్డి , మలేరియా సిబ్బంది ఆశ వర్కర్లు కాలనీ వాసులు సీత చంద్రశేఖర్, నజీబ్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ముసురు ఎవరి ఉసురు తీస్తుందో ..క్షణం క్షణం భయం భయం

- కొండ ప్రాంతాల్లో కొండచరియలు,పిట్టి గోడలు జారకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొండప్రతాల్లో నివాసులు క్షణం క్షణం భయం భయం గా కాలంలో గడుపుతున్నారు ఏ కొండచరియలు ఏ ఇంటిమీద పడతాయో...ఏ పిట్టి గోడ ఎవ్వరి ఇంటిపై విరుచుకు పడుతోందినని ఈ ముసురు ఎవ్వరి ఉసురు తీస్తుందో గుండెలు గుప్పెట పట్టుకొని కాలం గడుపుతున్నారు. ఐతే శుక్రవారం కొండప్రతాల్లో వాసులు బయపడ్డట్టుగానే జరిగింది. 51 వ డివిజన్ లో పిట్ట గోడ కిందకు జారింది. ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాలేదు. దాంతో స్థానికులు హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తన సిబ్బంది ని సంఘటన స్థలానికి పంపారు. 51 వ డివిజన్ లో బాధిత కుటుంబాలకి అండగా ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది నిలిచారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండ ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు 51 డివిజన్ కొండ ప్రాంతంలో ఉన్న ఇంటి దగ్గర ఉన్న పిచ్చింగ్ జారి కింద పడిపోవడం జరిగింది. కడవల అప్పారావు (పువ్వుల అప్పారావు) ప్రాంతంలోని బాధితుల ఇంటి వద్ద చోటు చేసుకున్న పరిణామాలు ను స్థానిక టిడిపి నాయకులు సుకాశి కిరణ్ కుమార్ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సంబంధిత సమస్యను జోనల్ కమిషనర్ కీర్తనకు తెలియజేశారు.. శుక్రవారం 51 డివిజన్లోనిఈ ప్రాంతంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, జోనల్ కమిషనర్ పర్యటించి నేరుగా ఈ సమస్యతో పాటు బాధితులను పలకరించి వారికి భరోసా ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పేర్కొనడం జరిగింది. ఈ సంఘటనలో ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు ఈ ప్రాంత సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు.

## 51 వ డివిజన్ కొండప్రాంత బాధితులకు సుజనా చౌదరి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ 51 వ డివిజన్ కొండ ప్రాంత బాధితులకు తొలి విడత అండగా ఎమ్మెల్యే కార్యాలయం నుండి రూ 10 వేలు ఆర్థిక సాయం అందించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గంలోని 51 డివిజన్లోని కొండ ప్రాంతంలో బాధిత కుటుంబానికి విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షములకు శుక్రవారం 51 డివిజన్ కొండ ప్రాంతంలోపర్యటించిన సుజనా చౌదరి కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. కొండ ప్రాంతంలో నివసిస్తున్న కడవల నూకాలమ్మ, రాజు కుటుంబ సభ్యులకు సుజనా చౌదరి కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఆర్థిక సాయం చేశారు నూకాలమ్మ ఇల్లు వర్షాలకు పిచ్చింగ్ జారిపోయినది. సమస్య తెలుసుకొని వెంటనే వారిని పరామర్శించి కొండ ప్రాంతంలో పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కార్యాలయం పేర్కొంది. తమ సమస్య ఆలకించడంతోపాటు కొండ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని తమకు ఆర్థిక సాయం చేసిన పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### దోమల నివారణ మరియు పరిశుభ్రత కోసంవినూత్న రీతిలో ఫ్రైడే–డ్రైడే





**ఇబ్రహీంపట్నం జూలై 19(వార్తా ప్రభ ప్రతినిధి):**–కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో వినూత్న రీతిలో దోమల నివారణ మరియు పరిశుభ్రత కోసం ఫ్రైడే–డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ వై.శంకర్ నాయక్ మరియు వైద్యధికారి పద్మావతి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశాల మేరకు కొండపల్లి మున్సిపాలిటీలో శుక్రవార ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో కొండపల్లి మునిసిపల్ కమీషనర్ వై.శంకర్ నాయక్ అధ్యక్షతన ఎ.యన్.యం లు,ఆశా కార్యకర్తలు మరియు పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారిని మాట్లాడుతూ దోమల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి ఆరోగ్యసిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం దోమకాటు వలన వ్యాపించే డెంగ్యూ,మలేరియా జ్వరాల వలన ప్రజలను కాపాడడం కోసం,ఇళ్ళలో వాడే ఫ్రిజ్జులు,పూలకుండీలు,ఖాళీ కొబ్బరి బొండాలలో చేరే నీరు వంటి వాటిలో ఎక్కువ రోజులు నిల్వ ఉండే నీటిలో లార్వా తయారు అవుతుందని, ఆ లార్వా వృద్ధి చెంది దోమలు తయారు అవుతాయని తద్వారా ఇళ్లలోనే దోమల పెరుగుగుదలకు మనమే దోహదం అవుతున్నామనే విషయాలు స్పష్టంగా ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా దోమల నివారణ సాధ్యం అవుతుందని తెలిపారు. అలాగే కలుషిత నీరు ఆహారం వలన టైఫాయిడ్ మరియు డైయేరియా వంటి వ్యాధులు వస్తాయని ప్రజలు పరిశుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ కొండపల్లిలో మంచి నీరు క్లోరినేషన్ చేసి ఇంటింటికీ సరఫరా చేస్తున్నామని తద్వారా సురక్షిత మంచినీరు సరఫరా చేయడం కోసం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని,ఇంజనీరింగ్ అసిసిస్టెంట్ల ద్వారా మంచినీటి పైపుల నుండి నీరు సేకరించి సైతం వాటర్ టెస్టింగ్ కూడా విధిగా చేస్తున్నామని,అలాగే మున్సిపాలిటీ పరిధిలో కాల్వలు శుభ్రం చేస్తున్నామని,దోమల నివారణకు దోమల మందు స్ప్రే చేయిస్తున్నామని తెలిపారు. డ్రై డే కార్యక్రమం శుక్ర,శని,ఆదివారాలలో ఏదో ఒకరోజు సచివాలయ ఉద్యోగులు అందరూ పాల్గొని ప్రతి ఇంటినీ తనిఖీ చేసి ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం ఖిల్లా రోడ్డు పరిసరాలలో ర్యాలీ నిర్వహించారు. ఇళ్ళను తనిఖీ చేసి ప్రత్యక్షంగా ప్రజల ఇళ్ళలో నిల్వ ఉన్న నీటిలో వృద్ధి చెందుతున్న లార్వా ను వారికి చూపించి దోమలు వృద్ధికి ఇటువంటి నిల్వ ఉండే నీరు కారణం అవుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,ఎ.యన్.యంలు,ఆశా కార్యకర్తలు మరియు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత స్వంత భవనాలు కల్పించండి అంటున్న గిరిజనులు

### జమ్మవరంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న బిజెపి నాయకులు





**ఏఎన్ పేట జులై 19 (వార్తాప్రభ)** మండలంలోని జమ్మవరం పంచాయతీలో గిరిజన కాలనీలలో మండల బిజెపి నాయకులు పర్యటించారు. అక్కడ కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉజ్వల ఉచిత గ్యాస్ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు లేని అర్హులైన పేద ప్రజలను గుర్తించి లబ్ది చేకూర్చే విధంగా కార్యక్రమం నిర్వహించారు. ఆ కాలనీల్లో ప్రధాన సమస్య కాలనీ వాసులకు శాశ్వత స్వంత భవనము లేక వర్షాలకు గుడిసెలు లోపలికి నీళ్ళువచ్చే పరిస్థితి ఉఅండటం చూసారు. ఒకవేళ పెద్ద తుఫానులు వస్తే గాలికి గుడిశలు దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్న గిరిజన మహిళలతో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి లోనులు ఇచ్చే కార్యక్రమం చేసి ఆర్థికంగా చేయూత అందించాలని బీజేపీ నాయకులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెంచులు రెడ్డి మండల సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు గునుపూడి శ్రీనివాస్ పెంట్యాల వెంకటేశ్వర్లు నాయుడు ప్రధాన కార్యదర్శి నీలం వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షులు చెంచులు రెడ్డి మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్నా పేద ప్రజలకు పథపకాలు అందడం లేదని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చడమే లక్ష్యంగా పనిచేస్తామని పేద ప్రజలకు అండగా ఉంటామని భారతీయ జనతా పార్టీ భరోసా ఇచ్చారు.

## మురుగులోనే నివాసం

- మురుగులోనే మంచినీటి పైప్ లైన్ పైగా లీకులు
- పట్టించుకోని అధికారులు



**ఇబ్రహీంపట్నం జూలై 19(వార్తా ప్రభ ప్రతినిధి):**–కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాజులపేట వద్ద గత కొన్ని రోజుల కురుస్తున్న వర్షానికి డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక మురుగునీరు రోడ్డుపైన నిలువ ఉంటుంది. దీంతో అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు నిత్యం డ్రైనేజీ లోనే ఉంటున్నారు. అది కాక తాగునీరు సప్లై చేసే పైప్ లైన్ మురుగునీటి లోనే ఉండటం దానికి లీకులు ఉండటంతో ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. రోగాలు వ్యాప్తి చెందే కాలం కావడంతో మరింత ఆందోళన చెందుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని, మంచినీటి పైప్ లైన్ రిపేరు చేసి, రోడ్డుపై డ్రైనేజీ రాకుండా కనీసం తాత్కాలిక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలి

- కార్పొరేషన్ అధికారులకు సుజనా చౌదరి ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ, జులై 19.(వార్తా ప్రభ ప్రతినిధి)** వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీల్లో నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని సుజనా చౌదరి పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏ విధంగా ఉందో క్షుణ్ణంగా తెలుసుకోవాలని పారిశుధ్య అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసుకుంటూ సమన్వయంతో వ్యవహరించాలన్నారు. 39 డివిజన్ లో జోనల్ కమిషనర్ కీర్తనతో సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు విద్యాధరపురం ప్రాంతంలో పర్యటించారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను జోనల్ కమిషనర్ కు వివరించారు. సమస్యలపై సత్వరమే చర్యలు చేపడతామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శుక్రవారం కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారుపెండింగ్ కేసులను తగ్గించడానికి , లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే విధంగా న్యాయశాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేసి బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయటం పై చర్చించారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందించేలా , పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.



కొండ ప్రాంతంలో పటిష్టవంతమైన రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టి....

# వర్షాకాలపు ప్రమాదాలను నివారించాలి

## విజయవాడ నగర సీపీఐ కార్యదర్శి – జి.కోటేశ్వరరావు

**విజయవాడ జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొండ ప్రాంతాల్లో పటిష్టవంతమైన రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టి,ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరగకుండా నగరపాలక సంస్థ మరియు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత కొన్ని రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు కొత్తపేట 51 డివిజన్ రాజగిరి వారి వీధిలోని (డోర్ నెంబర్ 9– 27– 15) గత రాత్రి సుమారు 2.30 గంటల సమయంలో కడవల అప్పారావు రెండు పోర్షన్ల ఇల్లు కొండ చర్యలు జారి పడటంతో ఇల్లు ధ్వంసమై ఇంటిలోని వస్తువులు ఆస్తి నష్టం జరిగింది. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మరియు సిపిఐ, సిపిఎం నాయకులు పర్యటించి పరిశీలించి బాధితులను పరామర్శించారు .ఈ సందర్భంగా ధ్వంసమైన కడవలి అప్పారావు కుటుంబాన్ని నగరపాలక సంస్థ, మరియు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పర్యటనలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సింగరాజు సాంబశివరావు ,సిపిఎం నగర నాయకులు కె.సూరిబాబు,స్థానిక సిపిఐ డివిజన్ పార్టీ కార్యదర్శి ఆకుల యేసు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు జిల్లా అనుకూలమైన ప్రాంతం- జాయింట్ కలెక్టర్!!!



**మచిలీపట్నం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పరిశ్రమల ఏర్పాటుకు జిల్లా అనుకూలమైన ప్రాంతమని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ కోరారు. శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు, రైలు, విమాన రవాణా మార్గాల సౌకర్యాలతో పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాను ఎంపిక చేసుకోదగిన ప్రాంతమని, ఉత్సాహవంతులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. వీరపనేనిగూడెం, మల్లవల్లి, చల్లపల్లి వంటి ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సింగిల్ విండో పద్ధతిపై అనుమతులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. బ్యాంకుల్లో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే రుణాలు మంజూరయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ కు సూచించారు. చేతివృత్తుల వారిని ప్రోత్సహించేందుకు 18 రకాల ట్రేడ్లతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద అత్యధికంగా టైలరింగ్, తాపీ మేస్త్రి ట్రేడ్లకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చాయని, వాటిని వెంటనే పరిశీలించాలని ఎంపీడీవోలకు సూచించారు. మిగిలిన ట్రేడ్లలో చేతివృత్తుల వారు దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన పరచాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలకు సంబంధించి నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారాం, లీడ్ బ్యాంక్ మేనేజర్ జయవర్ధన్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిఆర్డిఏ డిడి కోటేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు కాపాడాలని కమిషనర్ కు వినతి

**ధర్మవరం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి )**ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విలువైన ప్రభుత్వ ఖాళీ స్థలాలను కాపాడాలని ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ంా ఎ్ ం కుమార్ కు బీ జే పీ నాయకుడు మిరియాల అంజి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి మున్సిపల్ కమిషనర్ ను కలిశారు. మున్సిపాలిటీకి సంబంధించిన ప్రభుత్వ స్థలాలను కబ్జా కాకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసి కాపాడాలని కోరినట్లు తెలిపారు.




In the Court of the
XIIth Addl. District Judge
At Vijayawada
M.V.O.P. No. 249/2022

Between :-
Chiti Moshe Rao @ Chiti Mojesh Rao @ Chittu Mosha Rao
... పిటీషనరు

మరియు

Nuthati Prasad Sagar And Others
... రెస్పాండెంట్లు

**R-1** : నూతాటి ఆనంద్ సాగర్,
S/o. రాము, మోటారు సైకిల్ రైడర్,
R/o. A-Block-120, వాంబే కాలనీ,
విజయవాడ, NTR జిల్లా.

**R-2** : శింగమశెట్టి సుజాత,
W/o. సుబ్బారావు, మోటారు సైకిల్ ఓనరు,
R/o. 171, పుచ్చలపల్లి సుందరయ్య నగరు రోడ్డు, విశాలాంధ్ర కాలనీ,
అజిత్ సింగు నగరు, విజయవాడ.

పై నెంబరు పిటీషను, పిటీషనరుకు రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయములకు నష్టపరిహారము కోరుతూ పై పిటీషను దాఖలు చేయుగా సదరు 1వ, 2వ రెస్పాండెంట్లు యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 22-07-2024నకు వాయిదా వేసి యున్నారు. కావున ది. 22-07-2024న ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానింపబడును.

(By Court Order)
**ఇంటేటి మురళి కృష్ణధర్**
M.A., LL.M.
న్యాయవాది
విజయవాడ. Cell : 9246474096
9-7-2024



**IN THE COURT OF PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION)
VIJAYAWADA
O.S. 453/2023**

BETWEEN :-
STATE BANK OF INDIA,
Gurunanak Nagar Branch,
Vijayawada. ... Plaintiff

AND

Gunupudi Satish Kumar,
Son of GVS Prakash Rao,
D.No. 220, Masid Street, Kandrika,
Payakapuram, Vijayawada-15.
... Defendant

Defendants take Suit Summons in the above Suit filed against You, by the Bank for realization of the Suit Amount of Rs. 93,912/- under the Loan Account No. 38440045267 and the said Suit stands posted to 24-07-2024 for your appearance. Appear before the Hon'ble Court on that Day at 10-30 A.M. Personally or through an Advocate. Else next step follows.

(By Order)
**T.V.N. VASUDEVA RAO**
Advocate for Plaintiff
Gudivadavari Street,
Vijayawada-1.
19-07-2024


# విజయవాడలో కె.ఆర్.ఎం.బి. ప్రధాన కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తా – ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని

## ఎమ్ పి కి మెమోరాండం అందించిన సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర సమాఖ్య

**విజయవాడ పశ్చిమ జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కె.ఆర్.ఎం.బి.) కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయాలి.. ఆంధ్రా రైతుల నీటి హక్కులను కాపాడాలని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో సాగునీటి సంఘాల రాష్ట్ర సారధులు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ యనమద్ది పుల్లయ్యచౌదరి, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ మైనేని మురళీకృష్ణ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కి వినతి పత్రం అందజేశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ ను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత వై.సి.పి ప్రభుత్వంలో చట్ట విరుద్ధంగా కృష్ణా బేసిన్ దాటి విశాఖపట్నంలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కె.ఆర్.ఎం.బి.) ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని ఎంపి కేశినేని శివనాథ్ ను కోరినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో అన్ని రకాల మానిటరింగ్ చేయటానికి



కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఏర్పడిందన్నారు. కె.ఆర్.ఎం.బి ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయటానికి కేంద్ర జలశక్తి శాఖ అండర్ సెక్రటరీ ఆదేశాలకనుగుణంగా 2018 జనవరిలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భవనాలను కూడా పరిశీలించటం జరిగిందని గుర్తు చేశారు. గతంలో కేంద్ర జలశక్తి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య జరిగిన నిర్ణయాలను పరిగణనలోనికి తీసుకుని విజయవాడలోనే కె.ఆర్.ఎం.బి. కార్యాలయాన్ని ఏర్పాటు చేయటానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని విజయవాడ ఎం.పి. కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దీనిపై విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ స్పందిస్తూ విజయవాడలోనే కె.ఆర్.ఎం.బి. కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి ఆంధ్రా రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్లు, సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర సమాఖ్య కార్యవర్గ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు (ఏలూరు జిల్లా), గుండపనేని శ్రీనివాసరావు (కృష్ణా జిల్లా), జంగా చెంచురెడ్డి, నాదెళ్ళ చెన్నకేశవరావు, బొర్రా అశోక్ కుమార్ (ఎన్.టి.ఆర్. జిల్లా), ఉప్పలపాటి చక్రపాణి (బాపట్ల జిల్లా), అంకాళ్ళ ప్రభుదాసు (గుంటూరు జిల్లా) తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరీ ఉత్సవాల్లో తొలిరోజు దుర్గమ్మ కి ప్రత్యేక అలంకారం



**విజయవాడ పశ్చిమ జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం శ్రీ అమ్మవారి శాకంబరీ దేవి ఉత్సవములు అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి.శుక్రవారం శ్రీ కనకదుర్గమ్మ కి శాకంబరీ దేవి ఉత్సవములు మొదటి రోజు సందర్భంగా ఆకుకూరలు మరియు కూరగాయలుతో అలంకరించారు.దేవస్థానం ప్రాంగణములు, శ్రీ అమ్మవారు, ఉపాలయములలోని దేవతామూర్తులు, మరియు ఉత్సవ మూర్తులక్కూడా ప్రత్యేకంగా అలంకరించారు.మూడు రోజుల పాటు దేవస్థానం నందు అంగరంగ వైభవముగా జరగనున్న శ్రీ అమ్మవారి శాకంభరీ దేవి ఉత్సవముల కోసం అధికారులు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేశారు. అలంకరణ నిమిత్తం పెద్ద మొత్తంలో ఆకుకూరలు, కాయగూరలు విరాళముగా అందజేశారు. శ్రీ అమ్మవారికి శాకంబరీదేవి గా కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లతో విశేషముగా అలంకరణ చేసి పూజ వైదిక కార్యక్రమాలు నిర్వహించిన భూలోకములో సకాలములో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు మరియు రైతులు సుఖ–శాంతులు మరియు సంతోషాలతో జీవిస్తారని, వైదిక కమిటి వారు తెలిపినట్లు ఆలయ ఈవో కె ఎస్ రామరావు ఒక ప్రకటనలో తెలిపారు..

# విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతంగా నిర్వహించిన ఫ్రైడే – డ్రై డే

■ నగర ప్రజలకు సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ లాంటి జ్వరాలపై అవగాహన కార్యక్రమాలు ■ 64 డివిజన్లో ఫ్రైడే – డ్రై డే అవగాహన కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డెంగ్యూ మలేరియా డయేరియా వ్యాధులను అరికట్టేందుకు ప్రజలకు వాటి నివారణకై అవగాహన కార్యక్రమాలను, విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతంగా నిర్వహించింది. శుక్రవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించిన "ఫ్రైడే – డ్రై డే " కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి సృజన, పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్రావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సైతం పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.విజయవాడ నగరపాలక సంస్థ 64 డివిజన్లోనూ "ఫ్రైడే – డ్రై డే" కార్యక్రమం ద్వారా మలేరియా, డెంగ్యూ, డయేరియా వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు డివిజన్ కార్పొరేటర్లు, హెల్త్ సెక్రటరీలు, ఎమినిటీ సెక్రటరీలు, ప్రజారోగ్య సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వర్షపు నీటి నిల్వలు వల్ల పుట్టే దోమలు, వాటి ద్వారా సోకే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన నివారణ పద్ధతులు ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పడమే కాకుండా. ప్రతి శుక్రవారం ఇంటిలో ఉన్న నీటి నిల్వలైన వాడేసి పడిన కొబ్బరి చిప్పలు, రోలు, టైర్లు, పూల కుండీలు, ఫ్రిడ్జ్ బయట భాగం లో నిల్వ ఉండే నీరు, కూలర్ లో ఉన్న నీరు, ఇలా ప్రతి వస్తువులో నిల్వ ఉన్న నీటిని వారంలో ఒకసారి, అదే ప్రతి శుక్రవారం, డ్రై డే గా మార్చుకోవాల్సిందిగా, ఆ నీటి నిల్వలను పారవేసి శుభ్రపరచుకుటం వలన, దోమలు పుట్టే అవకాశం ఉండవని, తద్వారా దోమలు వల్ల కలిగే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి జ్వరాలు సోకవని, ప్రజలు ఆరోగ్యంగా ఉండవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్లు, విజయవాడ నగర పలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కేవీ సత్యవతి, డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గీత బాయ్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, ప్రభుదాస్, శివరామకృష్ణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్ బాబు డాక్టర్ రామకోటేశ్వరరావు డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏ యస్ ఎన్ ప్రసాద్, శ్రీనివాస్, సామ్రాజ్యం, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగం ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం



**నంగం, జూలై 19 (వార్తప్రభ)**: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన ఇన్చార్జి ఎంపీడీఓ అప్పాజీ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ రావుల లక్ష్మీ, సర్పంచ్ లు, ఎంపిటిసి,అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధి పై అధికారులు శాఖల వారీగా వివరించారు. పలువురు సర్పంచ్ లు, ఎంపిటిసి లు తమ గ్రామ పరిధిలో ఉన్న సమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని సూచించారు. వీధి కుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రమాదేవి, అన్నీ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రెడ్డి పార్వతమ్మ ఇంటి వద్ద శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడికి ఆషాడం సారే....

■ ప్రత్యేక పేరంటాళ్లు పాల్గొన్న శివాలయం ధర్మకర్త నాగోతి విజయ నిర్మల



**విజయవాడ పశ్చిమ జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని చిట్టినగర్ నుండి శ్రీ కనకదుర్గమ్మ కి ఆషాఢ మాసం సారె సమర్పణ అత్యంత వైభవంగా జరుగ్గా పాత శివాలయం ధర్మ కర్త నాగోతి విజయ నిర్మల ప్రత్యేక పేరంటాళ్లు పాల్గొన్నారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని. శుక్రవారం నాగోతి శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్) భార్య. శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి పాత శివాలయం దేవస్థానం ధర్మకర్త.నాగోతి విజయనిర్మల ఆధ్వర్యంలో చిట్టినగర్ టి హెచ్ ఎం స్కూల్ పక్కన. రెడ్డి పార్వతమ్మ ఇంటిదగ్గర వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారికి.. అంతరాత్మ పత్రిక ఎడిటర్ గుర్రం శ్రీనివాసరావు సహకారంతో సారె సమర్పించారు... శివాలయం ధర్మకర్త విజయనిర్మల ఇంటి వద్ద నుండి బయలుదేరి స్థానిక మహిళలుబంధు మిత్రులు,ముత్తయిదువులుతో పసుపు. కుంకు. చీర. జాకెట్లు. గాజులు. ఫ్రూట్స్. పిండి వంటలతో తయారు చేసినటువంటి స్వీట్లు తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పిం చారు ఈ కార్యక్రమానికి పిల్లా స్పందన,తమ్మిన రాజేశ్వరి, రెడ్డి సత్యవతి, జగ్గుపిళ్ళు రాజేశ్వరి, పిళ్ళు పావని, మల్లీరెడ్డి ప్రశాంతి, తమ్మిన భవాని, తమ్మిన హేమ, అలక కృష్ణవేణి, పిల్ల కళ్యాణి,పిల్ల శిరీష, నాగోతి వెంకటలక్ష్మి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# సంగం బ్యారేజ్ ని సందర్శించిన ఆర్డీవో మధులత



**నంగం, జూలై 19 (వార్తప్రభ)**: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా లోని సంగం బ్యారేజి ను ఆర్డీవో మధులత సందర్శించారు. బ్యారేజి వద్ద రొట్టెల పండుగ యాత్రికుల కొరకు ఏర్పాటు చేసిన రక్షణ చర్యలను ఆమె పరిశీలించారు. యాత్రికులు బ్యారేజీలో దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి, ఎస్సై నాగార్జున రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# రెడ్డిగూడెం మండలం లో ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం.



**రెడ్డిగూడెం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి )**:జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం,ఈ రోజు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్నిగ్రామాలలో" ఫ్రైడే -డ్రైడే "కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం లో భాగంగా "రెడ్డీగూడెం మండలం "అన్ని గ్రామాలలో "డ్రైడే -ఫ్రైడే, మరియు పరిసరాల ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత "గురుంచి "మండల అధికారులు,ఆరోగ్య సిబ్బంది,సచివాలయం సిబ్బంది,తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.రుద్రవరం, రెడ్డికుంట గ్రామాలలో, డాక్టర్ సిహెచ్. సందేశ్ , కూనపరాజుపార్వ–2, సచివాలయం లో, డాక్టర్. పి. మణిబాబు , రాఘవాపురం, రుద్రవరం, గ్రామాలలో, మండల అభివృద్ధి అధికారి, , డ్రైడే -ఫ్రైడే కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్. సందేశ్ , మాట్లాడుతూ కొన్ని ప్రదేశాలలో, లార్వా ని కనుగొనడం జరిగింది, మరియు పరిసరాలు పరిశుభ్రం గా లేకపోవడం గుర్తించారు. పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలియజేసారు. మరియు వర్షా కాలంలో రోజు రెండు సార్లు, నీటి తొట్టెలను, నిల్వ ఉన్న నీరూ శుభ్రం చేసుకోవాలని డాక్టర్ సందేశ్ తెలియజేసారు.జ్వరాలు, వాంతులు, విరోచనాలు ఐనవారు, వెంటనే "రెడ్డిగూడెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి "రావాలని ఈ సందర్బంగా తెలియజేసారు.ఆరోగ్య కేంద్రం లో అన్ని టెస్ట్ లు చేస్తారని, మలేరియా, డెంగీ, టెస్ట్ లు కూడా ఆరోగ్య కేంద్రం లో ఉన్నాయని తెలియజేసారు.ఆరోగ్య కేంద్రం లో అన్ని మందులు ఉన్నవి, ఎలాంటి కొరత లేదని తెలియజేసారు..మండల ప్రజలందరూ వర్షాకాలం లో అప్రమత్తంగా ఉండాలని, జ్వరాలు, అతిసార, మరియు టైఫాయిడ్ రాకుండా ప్రజలు, వ్యక్తిగత పరిశుభ్రత, మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

# తహాశీల్దారు ఆధ్వర్యంలో ఆక్రమ కట్టడాలు తొలగింపు



**అనుమనసముద్రంపేట జులై 19 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం పెద్దబీపురం గ్రామ సమీపంలో అక్రమంగా నిర్మిస్తున్న ఆక్రమణలను తహసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. వివరాలు ఇలా ఉన్నాయి పెద్దబ్బీపురం గ్రామానికి వెళ్లే మార్గంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద బస్సు షెల్టర్ పక్కనే పంట కాలువ పైన గ్రామానికి చెందిన డి. మాల కొండయ్య ఊస తిరుపాలు అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. ఈ మేరకు ఈనెల 10వ తేదీన ఆక్రమణలు



తొలగించాలని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఇద్దరికీ నోటీసులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏడు రోజుల సమయం ఇచ్చామని ఎలాంటి స్పందన లేకపోవడంతో శుక్రవారం తహశీల్దారు రవికుమార్ ఇరిగేషన్ ఏఈ పుల్లయ్య ఆర్ఐ రవి రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలను తొలగించినట్లు పేర్కొన్నారు. అలాగే ఈ మేరకు ప్రభుత్వ భూమి సూచిక బోర్డును ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

# తప్పు చేస్తే శిక్ష తప్పదు

- రాచకొండ సిపి సుదీర్ బాబు
- పహాడీషరీఫ్ పరిధిలో నమోదైన వివాహిత హత్య కేసు లో ప్రధాన నిందితుడయిన భర్తకు జీవిత ఖైదు విధింపు.




**హైదరాబాద్/ఎల్బీనగర్, జులై 19, (వార్తాప్రభ):** పహాడీషరీఫ్ పరిధిలో ఒక వ్యక్తి తన భార్యను తరచుగా పలు రకాల వేధింపులకు గురిచేసి ఆవేశంలో హత్య చేసిన సంఘటన క్రైమ్ నెంబర్ 430/2016 పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ యు. సి .498( ఎ), 302 ఐపీసీ, ఎస్సీ నెంబర్ 779/2017 కేసులో ఎల్బీనగర్ గౌరవ రంగారెడ్డి జిల్లా 2 అడిషనల్ కోర్టు జడ్జి జులై 18న, ప్రధాన నిందితుడు మహమ్మద్ నసీరుద్దీన్ ఏఫహాదుద్దీన్ తండ్రి నజీముద్దీన్ వయస్సు:26 సంవత్సరాలు (ఉపాధ్యాయుడు) , ముస్తఫా మసీదు దగ్గర, వాడి-ఇ-ముస్తఫా కాలనీ, జల్పల్లి గ్రామం, సరూర్‌నగర్ ను దోషిగా నిర్ధారించింది. ఈ కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ. 1,000/- జరిమానా విధించబడింది.

**అవగాహనా లోపం వల్లే...**

తమ కష్ట సుఖాలు పంచుకుంటూ ఒకరికొకరు తోడుగా ఉంటూ బ్రతకాల్సిన భార్యా భర్తల మధ్య భర్త క్రూరత్వం వల్ల ఒక అమాయక మహిళ ప్రాణం కోల్పోయింది. తెలిసీ తెలియని వయసులో సరైన మానసిక శారీరక పరిపక్వత లేని వయసులో జరిగే ప్రేమ వివాహాల్లో దంపతుల మధ్య ఏర్పడే పొరపొచ్చాల వల్ల కలిగే అనర్థాలలో భాగంగా విచక్షణ కోల్పోయిన భర్త దాడిలో నిండు ప్రాణం బలి అయింది. డిగ్రీ చదువుకుంటూ టీచర్ గా పార్ట్ టైం ఉద్యోగం చేస్తూ తల్లి దండ్రులకు అండగా ఉంటున్న సల్మా అనే యువతి జీవితం పెళ్లి అయిన ఐదు నెలలకే అర్థాంతరంగా ముగిసింది. తనను నమ్మి పెళ్లి చేసుకున్న భార్యకు అన్ని విధాలుగా అండగా ఉండాల్సిన భర్త మహమ్మద్ నసీరుద్దీన్ పెళ్ళైన కొన్ని రోజులకే తన భార్యను శారీరకంగా మానసికంగా వేధించడం, తరచుగా కొట్టడం మొదలు పెట్టాడు. మొదట్లో వాళ్ళ మధ్య వచ్చిన గొడవల సమయంలో ఇరు కుటుంబాల పెద్దలు సర్ది చెప్పడం జరిగింది. కానీ రోజులు గడిచే కొద్దీ భర్తలోని క్రూరత్వం చివరికి సదరు మహిళ ప్రాణం పోయేలా చేసింది. ఒక రోజు క్షణికావేశంలో భర్త ఫహాదుద్దీన్ తన భార్యను గొంతు నులిమి ఊపిరాడకుండా చేసి హత్య చేసాడు. సదరు మహిళ సోదరుడి ఫిర్యాదు మేరకు ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసిన పహాడీ షరీఫ్ పోలీసులు హత్యకు గురైన మహిళ కుటుంబ సభ్యులు మరియు సాక్షుల నుండి వాంగ్మూలం నమోదు చేయడం జరిగింది. కోర్టులో సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ. 1,000/- జరిమానా విధించడం జరిగింది.

**తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు..**

**- రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు హెచ్చరిక**

మహిళల పట్ల నేరాలకు, వేధింపులకు పాల్పడే వారిని ఉపేక్షింబోమని, వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు హెచ్చరించారు. రాచకొండ పరిధిలో అన్ని రకాల నేరాల్లో నిష్పాక్షిక మరియు వేగవంతమైన దర్యాప్తు ద్వారా నేరస్తులకు గరిష్ట శిక్ష పడేలా పని చేస్తున్నామని తెలిపారు. నేరాలు అదుపులో ఉంచడానికి అన్ని రకాల చట్టపరమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాచకొండ అధికారులు మరియు సిబ్బంది సమర్థవంతమైన పని తీరు వల్ల శిక్షా రేటు పెరుగుతోందని, నేరాల శాతం క్రమేపీ తగ్గుతోందని తెలిపారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర గవర్నర్ సతీమణి సమీరా నజీర్



**విజయవాడ పశ్చిమ జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం శ్రీ అమ్మవారి ఆలయమునకు రాష్ట్ర గవర్నర్ సతీమణి శ్రీమతి సమీరా నజీర్ విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు శ్రీ అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ అమ్మవారి. ప్రసాదములు, శేషవస్త్రము మరియు చిత్రపటం అందజేశారు.

# ఆభ్కారి సారు.. వైన్స్ షాపులపై ఏంటి మీ తీరు

- మామూళ్ల మత్తులో ఆభ్కారి పోలీసులు
- సిండికేట్ సింబల్స్ తో అధిక ధరలకు అమ్మకం
- ఎన్నిసార్లు పత్రిక కథనంలో ప్రచురించిన చర్యలు నీళ్ళు
- కంచే చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా ఆభ్కారి అధికారులు
- వైన్స్ షాపులకు ప్రాధాన్యత వహిస్తున్న ఒక ప్రధాన వ్యక్తి ద్వారా మామూళ్లు అందుతున్నాయని విశ్వసనీయ సమాచారం

**తొర్రూరు జులై 19 (వార్తా ప్రభ)** గత కొద్ది రోజులుగా స్థానిక పట్టణ కేంద్రంలో శ్రీనివాస వైన్స్ షాప్ నుండి మద్యం నీ సిండికేట్ సింబల్స్ తో ఇష్టరాజ్యాంగ అమ్మకాలు జరుపుతున్న వైన్స్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆభ్కారి అధికారులు "కంచే చేను మేస్తే కాపు ఎవరన్న చందంగా" వ్యవహరించడం చర్చనీ అంశంగా మారింది. వైన్ షాప్ యజమానుల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోవడంతో ఎక్సైజ్ అధికారులు తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్నట్టా లేనట్టా అని స్థానికులు బావాటంగానే చర్చించుకుంటున్నారు. స్థానిక వైన్స్ షాపులకు ప్రాధాన్యత వహిస్తున్న ఓ వ్యక్తి ద్వారా ఎక్సైజ్ అధికారులకు నెలసరి వాటాలు అందుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. బెల్టు షాపుల్లో దొరికిన మద్యం నీ ధ్వంసం చేయకుండా గుట్టు చప్పుడు కాకుండా ఎక్సైజ్ అధికారులు వైన్ షాపుల యజమానులకు అందజేస్తున్నారని, స్థానికులు బహటంగానే చర్చించుకుంటున్నారు. మద్యం బాటిల్లపై సిండికేట్ సింబల్ స్టిక్కర్ పేరుతో ఒక్కొక్క మద్యం బాటిల్ పై ఒక్కొక్క రేటు నిర్ణయించి 20 నుండి 40 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని పలుమార్లు పత్రికల్లో వచ్చినా కూడా ఎక్సైజ్ అధికారుల తీరు మాత్రం "చెవిటోడు ముందు శంకు ఊదిన చందంగా" ఉండడం హాస్యాస్పదంగా మారింది. తొర్రూర్ పట్టణ కేంద్రంలో స్టిక్కర్ పేరుతో లిక్కర్ దందా నడుస్తున్న, ఎక్సైజ్ అధికారులు మౌనం వీడడం లేదు, కనీసం వైన్స్ షాప్ ల మీద ఎలాంటి తనిఖీలు కూడా చేపట్టకుండా వైన్స్ షాపు యజమానుల దగ్గర లాలూచీ పడడమే దీనికి కారణం అంటున్నారు. ఈ అంశంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక ఎక్సైజ్ అధికారుల తీరుపై వైన్స్ షాప్ యజమానుల సిండికేట్ దందాపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా ఎక్సైజ్ ఉన్నత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే?




**నిద్రమత్తులో ఎక్సైజ్ అధికారులు** స్థానిక ఎక్సైజ్ అధికారిని గత కొద్దిరోజుల క్రితం వార్తా ప్రభ జిల్లా ప్రతినిధి చరవాణి ద్వారా వివరణ కోరగా వైన్ షాప్ లపై తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామని చెప్పి, ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం గమనర్హం. అబ్కారీ పోలీసుల తీరు ఈ విధంగా ఉండడంతో స్థానిక మందుబాబులు లబోదిబోమంటున్నారు. ఇటు అధికారులు అటు వైన్ షాప్ యజమానులు మాత్రం దొంగ చీకటి ఒకటైన చందంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలో వ్యవహరిస్తున్నారని స్థానికులు చెప్పుకొస్తున్నారు. అధికారులు జేబులు నింపుకుంటున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు పలుచోట్ల ముచ్చటిస్తున్నారు.

# బోయిన పల్లి మార్కెట్ చైర్మన్ పదవి ఎవరిని వరించునో....?

## చైర్మన్ పదవి కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులకే ఇవ్వాలి - యుగంధర్ రెడ్డి విజ్ఞప్తి

**కూకట్ పల్లి, జులై 18 (వార్తాప్రభ):** సిటీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మొండా మార్కెట్ పై తీవ్ర వత్తిడి నెలకొనే క్రమంలో ప్రజల అవసరాలు తీర్చలేక పోయింది. అప్పుడే బోయిన పల్లి మార్కెట్ రూపకల్పన చేయడం జరిగింది. ఈ బోయిన పల్లి మార్కెట్ యార్డ్ మొత్తం 26 ఎకరాలలో బాలనగర్ మండల పరిధిలో ఉన్న ఓల్డ్ బోయిన పల్లి లో ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ నుండే చుట్టు పక్కల రాష్ట్రాలతో చుట్టుపక్కల జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, కలకత్తా, తమిళనాడు చెందిన రాష్ట్రాల నుండి కూడా బోయిన పల్లి మార్కెట్ కు కూరగాయలు రైతులు తరలిస్తూ ఉంటారు. రైతులు నేరుగా తమ సరుకును ను తీసుకొచ్చుకుని, ఇక్కడ అమ్ముకునే వీలు కల్పించే విధంగా రూపకల్పన చేయబడింది. ప్రస్తుతం బోయిన పల్లి మార్కెట్ చైర్మన్ పదవి ఖాళీగా ఉండడంతో ఆ పదవి కొరకు మైనంపల్లి హనుమంతరావు అనుచరుడైన ఆనంద్ బాబు గట్టిగా ప్రయత్నం చేస్తున్నట్టు సమాచారం. అలాగే స్థానిక బోయిన్ పల్లి కాంగ్రెస్ నేతైన దండుగల యాదగిరి, అలాగే బలవంత రెడ్డి, కూకట్ పల్లి నుండి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. రేవంత్ రెడ్డి ఎంపి కాకముందు నుండి రేవంత్ రెడ్డి తో అత్యంత సన్నిహితంగా మెలిగే వ్యక్తులలో యుగంధర్ రెడ్డి కూడా ఒకరు. గతంలో చూసుకున్నట్లయితే బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ ప్రారంభమైన తర్వాత మొట్టమొదటి చైర్మన్ పదవి ముఠా గోపాల్ నిర్వహించాడు. ఆ తర్వాత కదిరి వెల్లి చైర్మన్ గా వ్యవహరించారు. ఓల్డ్ బోయిన్ పల్లి కి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నేత నరేందర్ గౌడ్ చైర్మన్ గా నిర్వహించారు. ఆ తర్వాత సిహెచ్ శ్రీనివాస్, రాగిడి రాధిక లు కూడ మార్కెట్ చైర్మన్ గా వ్యవహరించారు. ఇప్పటివరకు మార్కెట్ యార్డ్ ప్రారంభించిన తర్వాత మొత్తం ఐదు మంది చైర్మన్లుగా వ్యవహరించారు. ఇందులో మొత్తం ఐదుగురు చైర్మన్ బాధ్యతలు నిర్వహించారు. అందులో నుండి నలుగురు కంటోన్మెంట్ నుండి బోయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. కేవలం ఒకే ఒక్కరు కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన వారు బోయిన పల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా వ్యవహరించారు. అందులోనుండి ఇద్దరు ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు కాగా మిగతా ముగ్గురు బీసీ సామాజిక వర్గంలోని గౌడ కులస్తులకు చైర్మన్ పదవి వరించింది. మొదట్లో చైర్మన్ పదవి కాలం మూడు సంవత్సరాలుగా ఉండేది. ఆ తర్వాత అది దాన్ని కుదించి రెండు సంవత్సరాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం మార్పు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత చైర్మన్ పదవి ఖాళీగా ఉండడంతో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన వ్యక్తులకే కావాలని గట్టు పట్టు పడుతున్నట్టు సమాచారం. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేతలకు కొత్త ప్రభుత్వంలో ఎలాంటి పదవులు ఇప్పటివరకు రాలేదు. నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నేతలకు మొండి చేయి చూపించడంతో నియోజకవర్గ సీనియర్ "హస్తం" నేతుల్లో తీవ్ర నిరాశ నిస్పృహా నెలకుంది. కనీసం మార్కెట్ చైర్మన్ పదవి అయినా సరే కూకట్ పల్లి నేతలు తమకే కావాలని గట్టిపట్టు పడుతున్నారు. దీనిపై ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి స్పందిస్తూ.... అవును ఇప్పటివరకు నాలుగు సార్లు కంటోన్మెంట్ వారికి ఆ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. కేవలం ఒక్కసారి మాత్రమే కూకట్ పల్లి కి ఇచ్చారు. ఇది ఎంతవరకు న్యాయం. ఈసారి మాత్రం కచ్చితంగా కూకట్ పల్లి నియోజకవర్గానికి కావాలని కరాకండిగా చెప్పారు. లేనిపక్షంలో ధర్నా చేయడానికి కూడా వెనకాడబోమని ఆయన అన్నారు. పది సంవత్సరాలపాటు కాంగ్రెస్ అధికారంకు దూరంగా ఉండటంతో టిఆర్ఎస్ వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ లో సీనియర్ నేతలు అనేకం ఉన్నారు. ఇప్పటివరకు వారికి ఎలాంటి పదవి దక్కలేదు. కనీసం మాలో మార్కెట్ చైర్మన్ ఎవరికి దక్కిన నాకేమీ ఇబ్బంది లేదు. కానీ ఖచ్చితంగా కుకట్ పల్లి వారికి మాత్రమే బోయిన పల్లి మార్కెట్ యార్డ్ పదవి దక్కాలని ఆయన విజ్ఞప్తి, డిమాండ్ చేశారు. చూడాలి మరి బోయిన పల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని వరిస్తుందో...?



# కుళ్ళిన ఫాస్ట్ ఫుడ్స్

## ఫ్రైడ్ రైస్ వాసన రావటంతో ఆందోళన చేసిన యువకులు

## పుట్టగొడుగుల్లా అనుమతులు లేకుండా పుట్టుకొచ్చిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై నిఘా కరువు



**ఇబ్రహీంపట్నం జులై 19 (వార్తా ప్రభ ప్రతినిధి):-** పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఫ్రైడ్ రైస్ వాసన రావటంతో కుళ్ళిపోయినట్లు గ్రహించి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు యువకులు. సేకరించిన సమాచారం ప్రకారం పశ్చిమ ఇబ్రహీంపట్నం పెట్రోల్ బంక్ సమీపంలోని దీప ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో యువకులు ఫ్రైడ్ రైస్ ఆర్డర్ చేశారు. దాన్ని తీసుకొని ఇంటికి వెళ్లి తిందామని తెరచి చూడగా కుళ్ళిన వాసన వచ్చింది. దీంతో ఫ్రైడ్ రైస్ పాడైపోయిందని గ్రహించిన యువకులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో యువకులు తనిఖీలు చేయగా ఫ్రిజ్లో పాడైపోయిన అన్నం, ఇతర ఆహార పదార్థాలు దర్శనమిచ్చాయి. దీంతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యాజమాన్యం పాడైపోయిన ఆహార పదార్థాలను వండి అమ్ముతున్నారని యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా వ్యవహారం సాగుతుందని తెలుస్తోంది. యువకుల ఆందోళనతో పోలీసులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని తీసుకెళ్లి తిరిగి పంపేశారు. ఇబ్రహీంపట్నంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై అధికారుల నిఘా కారవడం, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో కల్తీ, కుళ్ళిన ఆహార పదార్థాలు ఇష్టారాజ్యంగా వ్యాపారం జరుగుతుంది. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ హోటల్స్, చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ రాయపాటి అరుణ



**మచిలీపట్నం జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శుక్రవారం జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ గనుల, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రా ను విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాజకీయా పరిణామాలపై చర్చలు జరిపారు. ఇటీవల కాలంలో నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం పార్టీ ప్రముఖులతో చర్చించి కొంత మంది ద్వితీయ శ్రేణి నాయకులు నామినేటెడ్ పదవులకు దరఖాస్తులు సమర్పించారు. రాయపాటి అరుణ మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలవటం ప్రస్తుత రాజకీయ వర్గాలలో ప్రాధాన్యత సంతరించుకుంది.

# కేతనకొండలో మొహరం ముగింపు సందర్భంగా అన్నదానం



**ఇబ్రహీంపట్నం జులై 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** -కేతనకొండ గ్రామంలో మొహరం పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పీర్లను ఊరేగింపు శోభాయమానంగా జరిపారు. గత కొన్నీ రోజులు పాటు ఘనంగా నిర్వహించి మూడవరోజు ముగించి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు పాలడుగు జ్యోత్స్న పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్యాగానికి ప్రత్యేకగా చేసుకునే మొహరం సందర్భంగా గ్రామస్తులు అందరూ కలిసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి, షేక్ నాగుల్ షరీఫ్, పటాన్, కరీముల్లా , షేక్ చిన్న సైదా, షేక్ ఖాజామొయుద్దిన్, మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ నాగులు పఠాన్ కాజా లు, సయ్యద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ స్థితిగతులు పరిశీలించిన విజయవాడ నగరపాలక ఇంచార్జ్ కమిషనర్ శానిటేషన్



**విజయవాడ పశ్చిమ జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ శుక్రవారం సాయంత్రం తన పర్యటనలో భాగంగా ఈఎస్ఐ హాస్పిటల్ దగ్గర ఉన్న పారిశుద్ధ నిర్వహణ స్థితిగతులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ పక్కగా జరగాలని సైడ్ డ్రైన్లు ఎప్పటికప్పుడు పూడికలు తీస్తూ వర్షపు నీటి నిలువలు ఎక్కడ లేకుండా చూసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని. వర్షం నిరంతరాయంగా పడుతున్నందున సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ నే కాకుండా సైడ్ డ్రైన్లు పరిశుభ్రపరుస్తూ ఉండాలని అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జోనల్ కమిషనర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశాలు ఇచ్చారు.

# సామూహిక శ్రీమంతాలు ఆదర్శప్రాయం

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం. ఎస్ సుబ్రమణ్యం




**: మచిలీపట్నం జులై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేదరికంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు తమ కుటుంబ సభ్యులు వలే లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ఆధ్వర్యంలో సాంఘిక సీమంతం జరపటం అభినందనీయమని మచిలీపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సరిపెల్ల సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మచిలీపట్నం మల్కా పట్నం మన కన్వెన్షన్ హాల్లో మచిలీపట్నం కు చెందిన ఐదుగురు గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు చీరలు పోషక పదార్థాలు గిఫ్టులు ను 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకి శెట్టి వనజ పెన్నేరు లత దేవి సంయుక్తంగా అందజేశారు. అందజేశారు ఈ సందర్భంగా లంకశెట్టి బాలాజీ మాట్లాడుతూ తమ ద్వారా గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేదరికంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు సమాజంలో మేమున్నామని భరోసా కల్పిస్తూ ప్రసవ సమయంలో అవసరమైతే రక్తాన్ని కూడా అందించడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందని బాలాజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెన్నేరు రవితేజ నాగసాయి శ్రావణి పెన్నేరు సింధు వైష్ణవి లంకిశెట్టి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను కలసిన శిష్టకరణం సంఘం



పెడన,జూలై 19 (వార్తాప్రభ) : పెడన శిష్టకరణం సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారంనాడు స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ను కలిశారు. సంఘం నూతన అధ్యక్షులు శ్రీనివాస్ వీణం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శిష్టకరణం సాధికార సమితి కన్వీనర్ రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ప్రధాన అనుచరుడు అక్కుమహాంతి రాజా సారథ్యంలో వీరు బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేటలోని ఆయన నివాసంలో కలిశారు. పెడన శిష్టకరణం నూతన కార్యవర్గం ప్రధానంగా శిష్టకరణం వంశస్థులు ఉదయం పెడన గ్రామ క్షేత్ర పాలకులు శ్రీ శ్రీ శ్రీ పోతురాజు స్వామీ వారి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యవర్గ సభ్యులందరితో కొబ్బరికాయలు హారతి నివేదన చేసి తదనంతరం కాగిత ను మర్యాద పూర్వకంగా కలిసారు.ఎమ్మెల్యే ను దుశ్శాలువ తో సన్మానించారు. సంఘ అధ్యక్ష కార్యవర్గం స్థానిక సమస్యలు ఇతర అభివృద్ధి విషయాలు శాసన సభ్యునికి తెలుపగా నా గెలుపుకి ప్రధాన భూమిక వహించిన సభ్యులందరినీ పేరు పేరున నూతన కార్యవర్గం వారిని పరిచయం చేసుకుని ప్రత్యేకంగా అభినందించారు తప్పని సరిగా సంఘ అభివృద్ధికి నా వంతుగా విశేష కృషిచేస్తానని రాబోవు కాలంలో నిర్మాణాత్మక విధంగా ఆలోచనలు చేస్తూ.... ముందుకు సాగాలని ప్రోత్సహిస్తూ పలు అంశాలపై హామీ ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డా.బండారులంక వెంకటేష్ యండి ఏలూరి లక్ష్మణరావు ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు కోశాధికారి వీణం ప్రసాదరావు సహ కార్యాధర్శి ఏలూరి బాలాజీ వీణం అయ్యప్ప సభ్యులు పట్టిసపు పవన్ కళ్యాణ్ వీణం బుజ్జి నాగేశ్వరరావు ఆటో నాగేశ్వరరావు టైలర్ సలహాదారులు నరసింహా రావు నూకరాజు నాగయ్య బండారులంక పున్నయ్య పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ఆషాడ సారె సమర్పణ



కోడూరు,జూలై 19 (వార్తాప్రభ) : లింగారెడ్డి పాలెం గ్రామంలో కొలిచిన వారికి కొంగుబంగారమై విరాజిల్లుతున్న గ్రామ దేవతలు వేలమ్మ తల్లి, అమ్మ గారు తల్లి, శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి లకు ఆషాడ మాస సందర్భంగా లింగారెడ్డి పాలెం భక్తులు గురువారం ఆషాడ మాస సారే సమర్పించారు. వేలమ్మ తల్లి గుడి, అమ్మ గారి తల్లి గుడి, శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి గుడి వరకు మేళతాళాలల మధ్య మహిళలు, వివిధ రకాల పువ్వులు, చీర ,గాజులు, పసుపు, కుంకుమలు, తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈసందర్భంగా ఆలయ లా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోషకమైన భోజనం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

● మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను పరిశీలించిన వనమాడి మోహన్ వర్మ ,మల్లిపూడి వీరు



కాకినాడ,జూలై 19 (వార్తాప్రభ) : కాకినాడ నగర పరిధిలో మున్సిపల్ స్కూల్స్ నందు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన సదుపాయాలను కాకినాడ జిల్లా ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు వనమాడి మోహన వర్మ, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరుతో కలిసి ఎన్టీఆర్ నగర్ నందు సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ పాఠశాల అన్నమ్మ ఘాటి సెంటర్ నందు బాలయోగి మున్సిపల్ హైస్కూల్ నందు పరిశీలించి భోజన సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వనమాడి మోహన్ వర్మ, మల్లిపూడి వీరు మాట్లాడుతూ పాఠశాల హాజరును మెరుగుపరచడం,తరగతి గది ఆకలిని తగ్గించడం,విద్యార్థుల ఆరోగ్యం,పౌష్టకాహారాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు పోషకమైన భోజనం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌషక ఆహార మెనూ పై విద్యార్థులను అడిగి తెలుసుకోగా విద్యార్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆధ్యాపక సిబ్బంది, స్థానిక నేతలు గొరుసు వెంకట దుర్గారావు,మల్లాడి దుర్గా ప్రసాద్ (జాన్ వెస్లీ),పాలిక నాని,మేడిశెట్టి చిన్ని,గెద్దం పూర్ణ చంద్రశేఖర్, రవి వర్మ, వెంకటేశ్వరరావు చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## క్రెడాయ్ కాకినాడ అధ్యక్షుడిగా విజయ కృష్ణ



కాకినాడ, జూలై 19 (వార్తాప్రభ) : క్రెడాయ్ కాకినాడ అధ్యక్షుడిగా కమ్ముల విజయకృష్ణ, చైర్మన్‌గా నెక్కంటి శ్రీనివాస్‌తో పాటు నూతన కార్యవర్గ బృందం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కాకినాడ జిఆర్‌టి గ్రాండ్‌లో గురువారం రాత్రి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా విజయ కృష్ణ మాట్లాడుతూ క్రెడాయ్ సమస్యలను ప్రభుత్వ దృష్టిలో పెట్టి పరిష్కారంనకు కృషి చేస్తానని చెప్పారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడు: విజయకృష్ణ, చైర్మన్: నెక్కంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు: మేడిది చక్రధరరావు, బసవ ప్రసాద్, దేవతా శేఖర్, కార్యదర్శి: టేకి వెంకట రమణారావు, కోశాధికారి: పురం రామబాబు, జాయింట్ సెక్రటరీ: పాబోలు పున్నయ్య, సభ్యులు: దేవరకొండ విజయకుమార్, ముద్రగడ లక్ష్మీశ్రీనివాస్, దేశంశెట్టి రాజా, సత్తి రామబాబు, అడపా శ్రీనివాస్ (వాసు), పబ్బినీడి శ్రీనివాసరావు, వెత్స సత్యనారాయణ (ఆనంద్), కె అనంతబాబు, నాళం రాజేష్, అయ్యల శ్రీనివాసరావు, ఎన్ ఉదయ భాను, డివివి సుబ్బారావులు ఎన్నికయ్యారు. కాకినాడ సెజ్, కోస్టల్ కారిడార్, కాకినాడ ఓడరేవు, గ్యాస్ ఆధారిత పరిశ్రమలకు సంబంధించి త్వరలో రానున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు విజయకృష్ణ హామీ ఇచ్చారు. నూతన బృందానికి పలువురు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

## ముంపు సమస్య తలెత్తకుండా త్వరలో కార్పొరేట్లతో సమావేశం

● కమిషనర్ వెంకటరావు వెల్లడి



కాకినాడ, జూలై 19 (వార్తాప్రభ) : కాకినాడ దుమ్ములపేట రైల్వే ట్రాక్ క్రింద స్తంభించిపోతున్న చెత్త సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు తెలిపారు. వర్షం నేపథ్యంలో శుక్రవారం ఆయన అధికారులతో కలిసి దుమ్ములపేట రైల్వే ట్రాక్ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి బాక్స్ కల్వర్ట్, పైపులతో ఏర్పాటుచేసిన కల్వర్టను పరిశీలించారు. ట్రాక్ క్రింది ప్రాంతంలో నిలిచిపోతున్న చెత్త కారణంగా నీరు స్తంభించిపోతున్న సమస్యపై అధికారులతో చర్చించారు. సమస్య శాశ్వత పరిష్కారం కోసం కేఎస్పిఎల్, ఎన్ఎఫ్పిఎల్, కోరమండల్ సంస్థల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. గతంలో కెఎస్పిఎల్ సంస్థ వీటి నిర్వహణను పర్యవేక్షించేదని అయితే సాంకేతిక కారణాల వల్ల ప్రస్తుతం ఆ పనులు జరగడం లేదన్నారు. త్వరలోనే ఆయా సంస్థల ప్రతినిధులతో సమావేశమై శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. కాకినాడ నగరంలో చేపట్టిన డి-సిల్టేషన్ పనుల కారణంగా వర్షం వల్ల ఎక్కడా ముంపు సమస్య ఎదురు కాలేదని కమిషనర్ వెంకటరావు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ దలే పృథ్వీ చరణ్, ఈఈ మాధవి తదితరులు ఉన్నారు.

## అడగటం నా బాధ్యత... చేయటం వారి బాధ్యత... చేయించటం కూడా నా బాధ్యతే..!

● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన





విస్సన్నపేట,జూలై 19 (వార్తాప్రభ) : తిరువూరు ఆర్డీఓ డివిజన్ పరిధిలో గంపలగూడెం మండలం వినగడప కట్లేరు బ్రిడ్జి గతంలో కూలిపోవడంతో 20 గ్రామాలకు అన్ని రకాల సేవలు కట్ కావటాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన ప్రత్యక్షంగా పరిశీలించారు. గతంలో శాశ్వత ప్రాతిపదికన బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు అంచనాలు వేయడం జరిగిందని వాటిని ప్రభుత్వం ముందు ఉంచి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేందుకు ముందుకు వెళతామన్నారు. వర్షాల కారణంగా 40 కిలోమీటర్లు అదనంగా తిరిగి వెళ్ళవలసి వస్తుందని అన్న విషయాన్ని గుర్తించామన్నారు. ఏ కొండూరు, తిరువూరు పరిసర ప్రాంతాల పరిధిలో నాడు నేడు పనులను పరిశీలించామని విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఆహారం తీసుకోని విద్యార్థులు వారు తీసుకోకపోవడానికి గల కారణాలు, టీచింగ్ సిబ్బంది సైన్స్ విభాగంలో ఉన్న కొరత తదితరాలను ప్రత్యక్షంగా అటు విద్యార్థులను ఇటు ప్రజలను అడిగి తెలుసుకున్నామని మీడియాతో పాటు అందరి అభిప్రాయాలను తీసుకొని తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎడతెరపి లేకుండా పడుతున్న వర్షాల వలన డెంగు మలేరియా వంటి దోమల వలన వచ్చే వ్యాధులను నిరోధించేందుకు ఆరోగ్యశాఖ ఎప్పటినుండో ప్రతి శుక్రవారం నిర్వహించే క్యాంపును ఇంకా ప్రజలలో అవగాహన కల్పించేందుకు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకునేందుకు కాళీ టైర్లు వాణి వేసిన కొబ్బరి చిప్పలు తదితరాలలో నీరు నిల్వ లేకుండా ఉండేందుకు సంపూర్ణంగా అవగాహన కల్పించేందుకు వారు తీసుకున్న ప్రతి ఒక్క విషయాన్ని అడిగి తెలుసుకోవడం నా బాధ్యతని చెప్పటం వారి బాధ్యతని చేయించడం కూడా నా బాధ్యతే అని ఆమె చెప్పారు.

## ముత్యాలమ్మ అమ్మవారికి ఆషాడ సారే అందించిన ఆర్యవైశ్య ఆడపడుచులు



విస్సన్నపేట,జూలై 19 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారికి సుదీర్ఘకాలంగా ఆనవాయితీగా వస్తున్న ఆషాడ సారేను వాసవి మాత బిడ్డలు ఆర్యవైశ్య ఆడపడుచులు అందించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన ముత్యాలమ్మ అమ్మవారికి వైభవ్ జ్యూయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు రత్నకుమారి దంపతులు భక్తిశ్రద్ధలతో వేదపండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో మంగళ వాయిద్యాలతో భారీ ఊరేగింపుగా తరలి వెళ్లి ఆషాడ సారెను సమర్పించారు. షడ్రషోపేతమైన 21 రకాల స్వీట్స్ చలివిడి అరిసెలు లడ్డు మిఠాయి పిండి వంటలు తో పాటు గాజులు సుగంధ పరిమళాలు వెదజల్లే పువ్వులు నైనానందకారంగా చూసిన వారికి చూడముచ్చటగా నభూతో న భవిష్యతి అన్న చందంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆషాడ మాసం సందర్భంగా మహిళలు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో రామ వరపు శ్రీనివాసరావు వెల్లంకి కృష్ణ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుందర్ కుమార్ కు ఘన వీడ్కోలు





గూడూరు,జూలై 19 (వార్తాప్రభ) : సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ గూడూరు రైల్వే హాస్పిటల్ నందు డాక్టర్ గా విధులు నిర్వహిస్తు తిరుపతి రైల్వే హాస్పిటల్ కు బదిలీపై వెళ్లిన సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుందర్ కుమార్ కి ఘనంగా వీడ్కోలుపలికారు. ఈసందర్భంగా పలువురు ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా గూడూరు రైల్వే హాస్పిటల్ నూతన వైద్యాధికారిగా డాక్టర్ మేఘన కి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈకార్యక్రమంలో స్టేషన్ రైల్వే సూపరిండెంట్ పల్లం వెంకటేశ్వరరావు, చీఫ్ బుకింగ్ సూపర్వైజర్ ఆరేటి వెంకటేశ్వరరావు, మాజీ డి ఆర్ యు సిసి మెంబెర్ మయూరి శ్యామ్ యాదవ్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కే.బీ.ఎన్ .రాజేంద్రప్రసాద్ , సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రవికుమార్, నాగరాజ ,పెంచలయ్య, తదితర రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

## కవితల పోటీలో దివిసీమ కవి జి.సూర్యనారాయణ కి తెలుగు రాష్ట్రాలలో ద్వితీయ బహుమతి ...



చల్లపల్లి/అవనిగడ్డ,జూలై 19 (వార్తాప్రభ) : ఈనాడు సంస్థల అధినేత పద్మ విభూషణ్ చెరుకూరి రామోజీరావు గారి స్మృతిలో ఉషా కిరణాలు అన్న అంశంపై కవన జ్యోతి కవితాగానంబి5 యూ ట్యూబ్ ఛానల్ జ్యేష్ట మాసం పౌర్ణిమ సం తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఇటీవల కవితా పోటీలను నిర్వహించింది. ఈ పోటీలకు ఉభయ రాష్ట్రాల నుంచి విరివిగా కవులు తమ కవితలను పంపారు. కృష్ణా జిల్లా దివిసీమ బందలాయి చెరువు కు చెందిన సీనియర్ పాత్రికేయులు జి.సూర్యనారాయణ కవి రాసిన "నవీన మహర్షి" అన్న కవిత కు ద్వితీయ నగదు బహుమతిని గెలుచుకున్న ట్లు నిర్వహకులు శివునూరి లలితా కృష్ణ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో బహుమతి ని గెలుచుకున్న సూర్యనారాయణ కి దివిసీమ కు చెందిన , జర్నలిస్టులు, కవులు,రచయితలు, అభిమానులు,స్నేహితులు అభినందనలు తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



చల్లపల్లి /అవనిగడ్డ,జూలై 19 (వార్తాప్రభ) : ప్రతి ఒక్కరూ తాము నివసిస్తున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి పి.సువర్ణరాజు సూచించారు. మలేరియా వ్యతిరేఖ మాసోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం చల్లపల్లి సచివాలయం – 4 పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా నీటి నిల్వలు లేకుండా నీటివాడకం పాత్రలను శుభ్రపరచుకుని ఆరబెట్టుకోవాలని తెలిపారు. క్లోరినేషన్ చేసిన తాగునీరు, కాచిచల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. వైద్యసిబ్బందితో కలిసి ఇంటింటి ఫీవర్ సర్వేచేసి దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.వి.మాధవేంద్రరావు, ఎంపీహెచ్ఎస్ ఎన్.కమలాకరరావు, ఎంపీహెచ్ఎలు పి.రాజబాబు, ఎ.జసంతి, ఎంఎల్ హెచ్ పీలు ప్రవల్లిక, గౌతమి, సునీత, ఆశా కార్యకర్తలు రత్నకుమారి, రమ్యశ్రీ, లలితలు పాల్గొన్నారు. మురుగుగుంటల్లో ఎబేట్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు.

## పూజా ద్రవ్యాలు అమ్ముకొను టెండర్లకు ఆహ్వానం

● కార్య నిర్వహణ అధికారి వై సీతారామయ్య



విస్సన్నపేట,జూలై 19 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో పుట్రెల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పూజా ద్రవ్యాలు అమ్ముకొను గదులకు టెండర్ లు 25వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వై సీతారామయ్య మీడియా సమావేశం తెలిపారు. బహిరంగ వేళమునకు సంబంధించి ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిందిగా వారు కోరారు

## పాఠశాల విద్యాశాఖ వెంటనే అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేయాలి

● పదవీ విరమణ ద్వారా ఏర్పడిన మరియు ఇతర ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి.

● అన్ని హై స్కూల్ ప్లస్ కో ఎడ్యుకేషన్ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ బోధనకు పాఠశాల సహాయకులకు పదోన్నతి ద్వారా భర్తీ చేయాలి.

● ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

విజయవాడ,జూలై 19 (వార్తాప్రభ) : పాఠశాలలు ప్రారంభమై దాదాపు 40 రోజులు కావస్తున్నప్పటికీ ఇంకా అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేయకపోవడం భావ్యం కాదని వెంటనే అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన టోఫెల్ బోధన ఎవరు బోధిస్తారు. తెలుగు మీడియం కొనసాగిస్తారా లేదా, 117 జీవో రద్దు పై ప్రభుత్వ వైఖరి గత ప్రభుత్వం కొత్తగా ఏర్పరిచిన కో ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో అధ్యాపకుల నియామకంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వెంటనే హై స్కూల్ ప్లస్ కో ఎడ్యుకేషన్ కళాశాలలో బోధన కొరకు అర్హులైన పాఠశాల సహాయకులకు పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని అదేవిధంగా ఈ సంవత్సరం జనవరి నుంచి పదవి విరమణ ద్వారా మరియు ఇతర కారణాల ద్వారా ఏర్పడిన ఖాళీలలో విద్యాబోధన కుంటు పడకుండా అర్హులైన ఎస్.జి.టి.లకు స్కూల్ అసిస్టెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు నెలవారీగా కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర శాఖల మాదిరి కాకుండా పాఠశాల విద్యాశాఖలో నిరంతర పర్యవేక్షణ అవసరమని సత్వర నిర్ణయాలు విద్యార్థుల సంక్షేమం కొరకు తీసుకోవాల్సిన అవసరం ఉందని కావున విద్యా సంవత్సరం ప్రారంభమై ఇప్పటికే చాలా కాలం అయినందున ప్రభుత్వ నిర్ణయాలను ప్రకటించి తదగనుగుణంగా పాఠశాల విద్యా కాలెండర్ను త్వరలో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా యార్లగడ్డ అడుగులు

● అటు అధికారులతోనూ ఇటు ప్రజలతోనూ మమేకం అవుతూ దూసుకుపోతున్న వైనం



గన్నవరం,జూలై 19 (వార్తాప్రభ) : ఇటీవల జరిగిన ఎన్నికలలో గన్నవరం నుండి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన యార్లగడ్డ వెంకట్రావ్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల అమలుకు వేగంగా అడుగులు వేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో యార్లగడ్డ వెంకట్రావు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎన్నికల హామీ ఇచ్చారు. ఎన్నికలలో భారీఓట్ల తేడాతో ఘన విజయం సాధించిన అనంతరం తాను ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం 10 రోజులకే రంగంలోకి దిగిన ఎమ్మెల్యే యార్లగడ్డ సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన పోలవరం కుడికాలువ పై పర్మినెంట్ మోటార్లు ఏర్పాటు కోసం పలు దఫాలునీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి కోటిరూపాయల ఖర్చుతో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మొత్తం 96 మోటర్లు ఏర్పాటు చేసేందుకు అంచనాలు సిద్ధం చేశారు. ఈ మోటర్లు ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ ను కలిసి అంచనాలను అందచేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా తక్షణమే మోటార్లు ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ద్వారా మోటర్లు ఏర్పాటు సాధ్యం కాకపోతే సొంత నిధులు వెచ్చించి మోటర్లు ఏర్పాటు చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే పలు మోటార్ల కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి మోటార్ల కొనుగోలుకు సిద్ధమయ్యారు. అడ్వాన్స్ లు ఇచ్చినట్లు సమాచారం. సూపర్ సిక్స్ పథకాల్లో మరో హామీ అయిన మలవల్లి పారిశ్రామిక వాడలో పూర్తిస్థాయిలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటికే ఆయన నడుం బిగించారు. ఇటు ఏపీఐఐసి అధికారులతోనూ అటు పారిశ్రామికవాడలోని పరిశ్రమల యజమానులతోను, ఇక్కడ భూములు పొందినప్పటికీ గత ప్రభుత్వ వేధింపుల వల్ల ఆగిపోయిన పారిశ్రామికవేత్తలతో ఇప్పటికే అయన ఐదు సార్లు సమావేశం అయ్యారు. అంతేకాకుండా హైదరాబాద్ బొల్లారంలోని పారిశ్రామికవేత్తలతోను సమావేశమై ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వారిని ఆహ్వానించారు. అంతేకాకుండా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసి ఉన్నతాధికారులతో కలిసి మలవల్లి పారిశ్రామికవాడ లో పర్యటించి పారిశ్రామికకవాడలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి ముందడుగు వేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇదేళ్లుగా మూతబడిన అశోక్ లేలాండ్ పరిశ్రమ ని తెరిపించేందుకు ఇప్పటికే లేలాండ్ ప్రతినిధులతో పలుదఫాలు యార్లగడ్డ సమావేశం అయ్యారు. యార్లగడ్డ చొరవతో లేలాండ్ ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కలిసి పరిశ్రమను పూర్తిస్థాయిలో నడిపేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈనెలాఖరులోగా లేదా వచ్చే నెల మొదటి వారంలో మల్లవల్లిలోని లేలాండ్ పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుండటంతో నియోజకవర్గ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక సూపర్ సిక్స్ పథకాలలో మరో హామీ అయిన రామవరప్పాడు ప్రజల చిరకాల వాంఛ అయిన ఏలూరు కాలువపై వంతెన నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని యార్లగడ్డ ఆదేశించడంతో అధికారులు ఆగమేఘాల మీద వంతెన నిర్మాణానికి అంచనాలు రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. బ్రహ్మయ్య లింగయ్య చెరువును రిజర్వాయర్ గా మార్పు చేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు పర్యాటక, నీటిపారుదలశాఖ అధికారులతో చర్చలు జరిపిన యార్లగడ్డ ఈ పనులకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. టిడిపి ప్రభుత్వంలో మంజూరు అయ్యి పనులు ప్రారంభమైన అనంతరం వైసీపీ ప్రభుత్వం పక్కనబెట్టిన ఏలూరు కాలువ పోలవరం కాలువ అనుసంధాన ప్రక్రియకు రూ. 5.6కోట్లతో అంచనాలు సిద్ధం చేయించారు. గన్నవరంలో బహుళజాతి ఐటీ సంస్థలు ఏర్పాటు చేసి చదువుకున్న యువత కు స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆయన ఇందుకోసం పలు కంపెనీలతో చర్చలు జరుపుతున్నారు. దీన్లో భాగంగా చీర్ అప్ ఐటి సంస్థ ప్రతినిధులు తమ సంస్థ ఏర్పాటు కోసం గన్నవరంలో అనువైన భూములను పరిశీలించారు. గన్నవరం లో నియోజకవర్గస్థాయి లో మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేసి దీనికి జిల్లా కలెక్టర్ బాలాజీని తీసుకువచ్చి ప్రజల నుండి అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించగా గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మూడు మండలాల నుండి మొత్తం 1670 అర్జీలు వచ్చాయి. వీటిని చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని యార్లగడ్డ అధికారుల్ని ఆదేశించారు. విద్యా, వైద్యఆరోగ్య, పంచాయతీరాజ్, ఇరిగేషన్, తదితరశాఖల అధికారులతో నిరంతరం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఇవే కాకుండా నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత తొందర్లోనే పరిష్కరించి నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిల బెట్టుకుంటానని యార్లగడ్డ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనుల పై రూపొందించిన అంచనాలను రేపు జరగనున్న శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తానని యార్లగడ్డ తెలిపారు.

# త్రాగు నీరు మరియు వాడుకోటానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్న నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు

- తాగునీరు వాడుకోవటానికి నీరు లేక రోడ్డు ఎక్కిన టిడ్కో కాలనీ వాసులు.,
- వారం క్రితం పైప్ లైన్లు పగిలిందని చెప్పినా అటు కన్నెత్తి చూడని అధికారులు..




**గుడివాడ,జూలై 19 (వార్తాప్రభ) :** శుక్రవారం తాగునీరు వాడుకోవటానికి నీరు లేక రోడ్డు ఎక్కిన టిడ్కో కాలనీ వాసులు.. కనీస అవసరాలకు కూడా నీళ్ళు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని., సొంత ఇంటికల నెరవేరిందని ఆనంద పడాలో సరియైన వసతులు లేవని ఏడవాలో తెలియని నిస్సహాయ స్థితిలో గుడివాడ టిడ్కో కాలనీ వాసులు ఉన్నామని.. ఒక రోజు భోజనం లేకపోయినా ఉండగలం తాగటానికి నీళ్ళు, వాడుకోవటానికి నీళ్ళులేక దీనస్థితిలో గుడివాడ టీడ్కో కాలనీ వాసుల పరిస్థితి వుందని., మునిసిపల్ అధికారుల దగ్గరకు కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులు చెప్పుకోవటానికి వెళ్తే కనీసం మనుషుల్లా కూడ చూడటం లేదని చాలా దురుసుగా మాట్లాడుతున్నారని, వారంరోజుల క్రితం పైప్ లైన్లు పగిలి నీళ్ళకు ఇబ్బందులు పడుతుంటే అటువైపు కూడా కన్నెత్తి చూడలేదని., టాంకర్లతో సప్లయి చేసే నీళ్ల ఒకటి రెండు ఫ్లోర్లో ఉండే వాళ్ళు మాత్రమే తీసుకువెళ్ళగలరని., ఆ పైన అంతస్తుల వాళ్ళు తీసుకువెళ్ళడం చాలా కష్టసాధ్యమని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలంలో కాలవల్లో నీళ్ళు లేవని చెప్పి మభ్యపెట్టిన అధికారులకు ఇప్పుడు పుష్కలంగా కాలవల్లో నీళ్ళు కనిపించటంలేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతికారులు తక్షణమే స్పందించి మా టిడ్కో కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

**ఎమ్మెల్యే రాము సారథ్యంలో మొదలైన పైప్ లైన్ రిపేరు పనులు :** శుక్రవారం సాయంత్రం లోపు ఆ పైప్ లైన్ పని పూర్తిచేసే బాధ్యత ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో జరుగుతుంది.. మున్సిపల్ అధికారులు పైప్ లైన్ రిపేరుకి కావలసిన సామాన్లు విజయవాడ నుంచి తెప్పిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో సాయంత్రానికల్లా పగిలిన పైపు పనులు పూర్తి చేసి మీ ట్యాంకులోకి పైకి నీరు ఎక్కించే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది.

# తెలుగులో టాప్-5 హీరోయిన్లు వీరే!



వార్తాప్రభ సినిమా..

ఏ రంగంలో పనిచేస్తున్నా అందులో నెంబర్ వన్ స్థానం చేరేందుకే అందరూ ప్రయత్నిస్తుంటారు. అందులో సినిమా రంగంలో పనిచేసేవారైతే మరింత శ్రమిస్తుంటారు. అలా మొదటి స్థానానికి చేరుకుంటే వారికి దక్కే గౌరవం వేరుగా ఉంటుంది.. వచ్చే పారితోషికం కూడా అందరికంటే ఎక్కువగా ఉంటుంది. తాజాగా బాలీవుడ్ మీడియా ఆర్మాక్స్ జూన్ 2024 వరకు తెలుగులో టాప్ 10 హీరోయిన్లు ఎవరు అనే అంశంపై సర్వే చేసి ఫలితాలను వెల్లడించింది. ఆ ఫలితాల ప్రకారం మన తెలుగు హీరోయిన్లు **ఎవరు, ఏ స్థానంలో నిలబడ్డారో తెలుసుకుందాం.** అనుపమకు ఏ స్థానమంటే టిల్లు స్క్వేర్ సినిమాతో అనుపమ పరమేశ్వరన్ టాప్ టెన్ లో 10వ స్థానంలో నిలిచింది. ప్రస్తుతం బిజీ బిజీగా మారుతోంది. ఒకప్పుడు టాప్ లో నిలిచిన పూజాహెగ్డే 9వ స్థానంలో నిలిచింది. ప్రస్తుతం ఆమె చేతిలో సినిమాలు లేవు. తమిళంలో సూర్యతో ఓ సినిమా చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవలి కాలంలో ఆమె గ్రాఫ్ శరవేగంగా పడిపోయింది. 20 సంవత్సరాల నుంచి పరిశ్రమలో రాణిస్తోన్న తమన్నా 8వ స్థానంలో నిలిచింది. స్టార్ హీరోయిన్ గా మారడానికి అష్టకష్టాలు పడుతున్న కీర్తి సురేష్ 7వ స్థానంలో నిలిచింది. ఇప్పుడే **బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది.** 6వ స్థానంలో నేషనల్ క్రష్ నేషనల్ క్రష్ రష్మిక 6వ స్థానంలో నిలిచింది. అన్నీ బ్లాక్ బస్టర్ సినిమాలే చేస్తున్నప్పటికీ ఆమెకు ఆరో స్థానమే దక్కింది. యంగ్ బ్యూటీ శ్రీలీలకు 5వ స్థానం దక్కింది. ఇటీవలి కాలంలో సినిమాలన్నీ పరాజయం పాలవడంతో ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటోంది. సహజమైన అందానికి చిరునామా అయిన సాయిపల్లవికి 4వ స్థానం దక్కింది. తండేల్ సినిమాతో త్వరలోనే ప్రేక్షకులను పలకరించబోతోంది. అరుదుగా సినిమాలు చేస్తున్న అనుష్క 3వ స్థానంలో నిలవడం విశేషం. క్రిష్ దర్శకత్వంలో కథానాయిక ప్రాధాన్యమున్న సినిమాలో నటిస్తోంది. కాజల్ అగర్వాల్ 2వ స్థానంలో నిలిచింది. చేతిలో చెప్పుకోదగ్గ సినిమాలు లేకపోయినప్పటికీ రెండో స్థానంలో నిలవడం గమనార్హం. చివరగా నెంబర్ వన్ స్థానంలో సమంత నిలిచింది. ఏడాదిన్నర నుంచి సినిమాలేమీ చేయనప్పటికీ టాప్1గా నిలవడం విశేషం. ఆమెకున్న క్రేజ్ చెక్కుచెదరలేదని నిరూపితమవుతోంది.

# డబ్బులకన్నా విలువలే ముఖ్యమన్న మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్



తెలుగు సినీ పరిశ్రమ మొత్తం డబ్బు చుట్టూ తిరుగుతుంటుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతుంటాయి. అందరూ పనిచేసేది డబ్బు కోసమేనని, డబ్బుంటేనే ఇక్కడ విలువిస్తారని చాలామంది బహిరంగంగానే చెప్పారు. అయితే డబ్బుకన్నా విలువలే ముఖ్యమనే నటులు కూడా ఉన్నవారు. తీసుకునే ప్రతి రూపాయి కూడా తమ కష్టంతో రావాలని, అంతేకాకుండా చేసే పనిని ఎంతో ఇష్టంతో చేయాలని వీరు భావిస్తారు. డబ్బులు అవసరమైనప్పటికీ వారసత్వంగా తల్లిదండ్రులు చెప్పిన మంచి మాటలను వీరు పాటిస్తుంటారు. అంతేకాదు విలువలను ఆచరించి చూపుతుంటారు. అటువంటివారిలో ప్రధానమైనవారు మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్. తారక్ ను కొనియాడిన సినీ పెద్దలు కొందరు దర్శక నిర్మాతలు కోట్ల రూపాయలు ఇస్తామని, ఫలానా పాత్రలు, ఫలానా భాషల్లో చేయాలంటూ వీరిద్దరినీ సంప్రదించారు. అయితే వాటికి తాము అర్హులం కాదని నిర్ద్వంద్వంగా తిరస్కరించేవారు. జూనియర్ ఎన్టీఆర్ తన తాన ఎన్టీఆర్ పోలికలతోనే ఉంటారు. ముమ్మూర్తులా ఆయనలా ఉండే తారక్ తో ఎన్టీఆర్ పాత్ర వేయించాలని ఎంతోమంది దర్శకులు, నిర్మాతలు ప్రయత్నించారు. అయితే తారక్ వాటిని సున్నితంగా తిరస్కరించారు. ఎన్టీఆర్ పాత్ర పోషించేంత శక్తి తనకు లేదని, ఆయన పాత్రకు తాను అర్హుడిని కాదని బహిరంగంగానే చెప్పేవారు. ఆ విధంగా ఆయన తన తాతపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. ఈ విషయంలో ఎంతోమంది సినీ పెద్దలు తారక్ పై ప్రశంసలు కురిపించారు. ప్రిన్స్ పై ప్రశంసల జల్లు మహేష్ బాబు తన సినిమాలు తాను చేసి, సమాజానికి చేయవల్సినవి మాత్రం ఎంతో గోప్యంగా చేస్తారు. ప్రచారాన్ని అసలు ఇష్టపడరు. ఆయన చేత బాలీవుడ్ సినిమాలు చేయించాలని దేశంలోని అగ్ర నిర్మాతలు, దర్శకులు ఎంత ప్రయత్నించినప్పటికీ వారిచ్చిన అవకాశాలను, ఇస్తామన్న కోట్ల రూపాయలను సున్నితంగా తిరస్కరించారు. తాను తెలుగుకు మాత్రమే పరిమితమని, తెలుగులో సినిమాలు తీయడం తనకు ఇష్టమని, తనకు అంతకుమించి కోరిక లేదని స్పష్టంగా చెప్పేవారు. ఆ విషయంలో తెలుగుపై, తెలుగు పరిశ్రమపై ఆయనకున్న అభిమానాన్ని ఎంతోమంది సినీ పెద్దలు కొనియాడారు. అలా టాలీవుడ్ ఇండస్ట్రీలో కొన్ని కోట్లు ఇచ్చినా కూడా కొంతమంది హీరోలు వారికి నచ్చని పని చేయరు. ఇంతకి ఆ హీరోలు ఎవరు ? ఎందుకు ఆ పనులు చేయడానికి ఒప్పుకోవడం లేదు అనే విషయాలను ఈ ఆర్టికల్లో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

# పవన్ కళ్యాణ్ గొప్ప మానవతావాది - ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**చల్లపల్లి/అవనిగడ్డ,జూలై 19 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ గొప్ప మానవతావాది అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం చల్లపల్లి బస్టాండ్ సెంటరులో జనసేన పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తితో మానవ సేవ, సమాజ సేవ చేయాలనే ఆలోచనతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని, ఆయన ఎలాంటి స్వార్థ చింతన లేని గొప్ప నాయకుడని కొనియాడారు. సమాజాన్ని సంస్కరించాలనే అత్యున్నత భావనతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ అనునిత్యం అందించే ఆదేశాలను అనుసరించి జనసైనికులు క్రమశిక్షణతో ముందుకు సాగాలని బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీని నమ్ముకొని పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత నమోదు ద్వారా వారికి బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలోనూ ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది కార్యకర్తల కుటుంబాలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అండగా నిలిచినట్లు గుర్తు చేశారు. నాలుగో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారందరూ క్రియాశీలక సభ్యత్వాలు పొందాలని సూచించారు. క్రియాశీలక వాలంటీర్లు అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి అవనిగడ్డ నియోజకవర్గాన్ని ముందు వరసలో నిలపాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో అత్యధిక సంఖ్యలో నమోదయ్యే జనసేన పార్టీ సభ్యత్వాలే కొలమానంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసేందుకు కూటమిలో తగిన ప్రాధాన్యత పొందే అవకాశాన్ని జనసైనికులు దృష్టిలో ఉంచుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చల్లపల్లిలో గతంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన జనసైనికుడు మెండు దొరబాబు సతీమణి మెండు జ్యోతికి తొలి సభ్యత్వాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అందించారు.

# శిరస్త్రాణం ధరిద్దాం... మరణాలు నివారిద్దాం

**అవగాహన ర్యాలీ'ని ప్రారంభిస్తున్న మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి గాయత్రి..**




**గుడివాడ,జూలై 19 (వార్తాప్రభ) :** చిన్న ప్రమాదాల్లో కూడా ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉండటంతో వాహనచోదకులు శిరస్త్రాణం (హెల్మెట్) ధరించి ప్రమాదాల నుంచి రక్షణ పొందాలనీ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి పి. గాయత్రి అన్నారు. గురువారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, గుడివాడ వారి ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గాయత్రి మాట్లాడుతూ నీ మీద నీ జీవితమే కాదు, మీ కుటుంబ సభ్యుల జీవితాలు కూడా ఆధారపడి ఉంటాయనే స్పృహను గ్రహించాలనీ చెప్పారు. ఈ ఏడాది జిల్లాలో 398 ప్రమాదాలు సంభవించాయనీ, అందులో 177 మంది ప్రాణాలు కోల్పోయారనీ.. వీరిలో 60 నుంచి 70 శాతం వాహనదారులు హెల్మెట్ ధరించపోవటమే కారణమన్నారు. ప్రమాదాలు తగ్గించటంతో పాటు ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వేణుగోపాల్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అజయ్‌కుమార్, న్యాయవాదులు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బిసి చైతన్య సమితి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడిగా "మీగడ రాము"



**గుడివాడ,జూలై 19 (వార్తాప్రభ) :** జాతీయ బిసి చైతన్య సమితి (సామాజిక ప్రజాస్వామ్యం) ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు గా మీగడ రాము ను నియామకం జరిపినట్లు సమితి జాతీయ అధ్యక్షులు బత్తం రమణయ్య (బి.సి. రమణ) శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో బి.సీ.లను చైతన్యపరుచుటకు రాము కృషీ చేయాలనీ ఆకాక్షించారు. అలాగే రాము మాట్లాడుతూ జాతీయ బిసి చైతన్య సమితి బలోపేతానికీ నిరంతరం పాటు పడుతాననీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ చైతన్య సమితి జాతీయ కార్యదర్శి కోలా ఏడుకొండలు, మహిళా కార్యదర్శి వెంకట కుమారి, బీసీ నాయకులు టి. అమర్నాథ్, వెంకట్రావు, జి. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో వైభవంగా జరిగిన శాకంభరిదేవి ఉత్సవాలు



**గుడివాడ,జూలై 19 (వార్తాప్రభ) :** పట్టణంలోని వాసవి నగర్ లో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శాకాంభరీ దేవి ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. వివిధ రకాల కూరగాయలు... పండ్లతో శ్రీ శాకాంభరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాడిపంటలు బాగా పండి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దేవస్థానంలో శ్రీ శాకాంబరి ఉత్సవాలు నిర్వహించినట్లు వేద పండితులు తెలియజేశారు.



శుక్రవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానము నందు భక్తులచే సమర్పించబడిన కానుకలను శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం, గుడివాడ, కార్యనిర్వాహన అధికారి శ్రీ దుర్గా దన ప్రసాద్ మరియు భక్తుల సమక్షమున మరియు దేవస్థానంలో గల నాలుగు హుండీ లను తెరిచి లెక్కించగా రూ. 3,38 652.00/- (అక్షరాల మూడు లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరువందల యాభైరెండు రూపాయలు) వచ్చి ఉన్నదని, సదరు కానుక 120 రోజులు గాను వచ్చి ఉన్నట్లు శ్రీ గౌరీశంకర స్వామి వారి దేవస్థానం, గుడివాడ ఈ.ఓ. నటరాజన్ షణ్ముగం ప్రకటనలో తెలియజేసారు.

**-గుడివాడ,జూలై 19 (వార్తాప్రభ) :**

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాం - కలెక్టర్ డా.జి.సృజన

- మధ్యాహ్న భోజనంలో నాణ్యత ఉండాలి
- అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందించాలి
- సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరం
- తిరువూరు,ఎ.కొండూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన






**తిరువూరు,జూలై 19 (వార్తాప్రభ) :** పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఉపాధ్యాయులు తప్పనిసరిగా టీచింగ్ ప్లాన్ ప్రకారం బోధన జరిపేలా, మంచి బోధన ఫలితాలు లభించేలా మార్గనిర్దేశనం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా లోని ఎ.కొండూరు,తిరువూరు మండలా ల్లో శుక్రవారం కలెక్టర్ సృజన విస్తృతం గా పర్యటించారు.ఎ.కొండూరు మండలంలోని చీమలపాడు, పెద్దతండా లో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార నాణ్యతను పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని అంగన్వాడీ కేంద్రం సిబ్బందిని ఆదేశించారు.ఇందుకు ప్రత్యేక ప్రణాళికను అనుసరించాలనీ, వర్క్‌షీట్‌లను తప్పనిసరిగా చిన్నారుల తో పూర్తిచేయించాలన్నారు.అనంతరం కట్లేరు వాగు వరద ఉధృతిని పరిశీలిం చారు.నూతన వంతెన నిర్మాణానికి సంబంధించి శాశ్వత పరిష్కారం లభించే లా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.అనంతరం తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.తిరువూరు నియోజక వర్గంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.గ్రామాల్లో పారిశుధ్య చర్యలు వేగవంతం చేయాలని ఆదేశిం చారు. తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను కలెక్టర్ సృజన సందర్శించారు.విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రం, బాలికోన్నత పాఠశాలను సందర్శించిన ట్లు తెలిపారు.పాఠశాలల్లో మౌలిక సదు-పాయాలు ఎంత ముఖ్యమో విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం చాలా ముఖ్యమనీ,ఇందుకు అనుగుణంగా టీచింగ్ ప్లాన్ ప్రకారం విద్యా నైపుణ్యా లు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండేలా చూడాలని, ప్రతి విద్యార్థి పోషకాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నా రు.లోపాలేవైనా ఉంటే వెంటనే చక్కదిద్దాలన్నారు. మీడియా, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరుల సలహాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపారు.వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు.ప్రజల భాగస్వామ్యం తోనే డెంగీ, మలేరియా వంటి వ్యాధుల కు అడ్డుకట్ట వేయొచ్చని పేర్కొన్నారు. ఫ్రైడే-డ్రై డేను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.కలెక్టర్ వెంట తిరువూరు ఆర్డీవో కె.మాధవి, వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188